# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 గురువారం 20 ఫిబ్రవరి 2025 DIGITAL EDITION





## కార్పొరేటర్ టు సీఎం..

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి ఎంపికలో బీజేపీ ఆలోచన ఎలా ఉంటుందనేది ఎవరికి అంతుపట్టని విషయం.. లోకమంతా ఒకటి అనుకుంటే.. బీజేపీ అధిష్టానం మాత్రం మరొకటి తలుస్తుంది.రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపిక విషయంలో బీజేపీ ఇలానే చేసింది. తాజాగా ఢిల్లీ సీఎం ఎంపిక విషయంలోనూ బీజేపీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. కొద్దిసేపటిక్రితం సమావేశమైన బీజేపీ శాసనసభా పక్షం సీఎంగా రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధిష్టానం ముందుగానే నిర్ణయించిన రేఖా గుప్తా పేరును కేంద్ర పరిశీలకులు శాసనసభాపక్ష సమావేశంలో ప్రతిపాదించారు. దీనిపై పార్టీ ఎమ్మెల్యేలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో బీజేపీ ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేస్తారు. బీజేపీలో సీనియర్ నాయకురాలుగా ఉన్నప్పటికీ గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. వార్డు కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా పనిచేశారు. కార్పొరేటర్‌గా పనిచేసిన వ్యక్తిని బీజేపీ సీఎం ఎందుకు చేసింది.

## ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీ



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని పేదలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్(భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుఅధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు.

## కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్

ప్రజా గొంతుక డెస్క్ ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు.అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్‌కి, 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుందన్నారు. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్, ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.



## బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు..

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది అని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. వరంగల్ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రీన్ ఫిల్డ్ హైవే పనులు వేగంగా జరుగుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. సర్వే మళ్లీ చేయాలని, లేదంటే రైతుల తరుపున ఉద్యమిస్తాం అన్నారు. రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నా రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలని, లేదంటే ప్రజలకు ఇచ్చిన హామీల పై పోరాటం చేస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగననకు చట్టబద్ధత ఉందా అని ప్రశ్నించారు.



## మా టార్గెట్ కేంద్రమే..

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఈసారి ఏకంగా కేంద్ర ప్రభుత్వంపై తనదైన శైలిలో మండిపడ్డారు.రాష్ట్రానికి రావాల్సిన సమగ్ర శిక్ష అభియాన్ కి వచ్చే 2190 కోట్ల రూపాయల నిధులు తామేమీ అ?డుక్కోవడం లేదని పేర్కొన్నారు. మీ అయ్యా సొమ్ము ఏం అడగడం లేదని విమర్శలు గుప్పించారు. మేమేమీ మీ తండ్రి సంపాదించిన డబ్బులు అడగడం లేదని చెప్పుకొచ్చారు. మాకు న్యాయంగా రావాల్సిన నిధులే మేం అడుగుతున్నామన్నారు. తమిళనాడు ప్రజలు కట్టే పన్ను డబ్బులనే మేం అడుతున్నాం అని డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ తెలిపారు.






## సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి

ప్రజా గొంతుక డెస్క్ సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి షీల్డ్ 2025 ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి:దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మంగళవారం జరిగిన షీల్డ్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడారు.మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు%ా% మా ప్రభుత్వం నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి.

## త్వరలోనే తల్లికివందనం.

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లోని ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పెన్షన్ పెంపు, సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకువచ్చిన ప్రభుత్వం తాజాగా మరో తీపి కబురు అందించింది.ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తల్లికి వందనం పథకం ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. తల్లికి వందనం..ఈ పథకంలో భాగంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికసహాయాన్ని అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ పథకం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు.ఈ పథకంలో భాగంగా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15 వేలు అందిస్తామని ప్రకటించారు చంద్రబాబు.



## చత్రపతి శివాజీమహారాజ్ జయంతివేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామములో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. భరత మాత ముద్దు బిడ్డ, దైర్యానికి,దేశ భక్తికి, ధిరత్వానికి, దైవ భక్తికి మారు పేరు "ఛత్రపతి శివాజీ" మహారాజ్. అని కొనియాడారు.ఈ కార్యక్రమములో బజిరంగి అంజి, వడ్డే నర్సింలు, కంచుగారి శ్రీనివాస్, జంగిర్, ఎరుకలి ఎల్లం, తేజ గౌడ్, శేఖర్ వడ్డే, మల్లేష్, కటిక విజయ్, రాగుల శ్రీను, శేఖర్ గౌడ్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివంపేట మండలంలో పర్యటించిన డీఈవో రాధా కిషన్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని వివిధ పాఠశాలను జిల్లా విద్యాధికారి సందర్శించి 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మార్చిలో నిర్వహించే పరీక్షలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అయిన చెంది, దొంతి, కొంతంపల్లి మరియు శివంపేట పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మంచి ఆహారం తీసుకోవాలని ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయులు పిల్లల డౌట్లను తీర్చి పిల్లలందరూ పాస్ అయ్యే విధంగా చూడాలని చెప్పినారు. ప్రతి పాఠశాలలో 100% రిజల్ట్ రావాలని ప్రత్యేక తరగతులు ఉదయం సాయంత్రం తప్పకుండా నిర్వహించాలని విద్యార్థులకు అల్పాహారం అందించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మరియు సి ఆర్ పి రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా భారతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శు భాకాంక్షలు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ప్రతినిధి /భూపాలపల్లి (ఫిబ్రవరి 19)

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన పోలంపల్లి బిక్షపతి సతీమణి పోలంపల్లి నీలమ్మ ఇటీవల గుండెపోటుతో చనిపోగా వారి నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 3000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాగర సంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమౌళి గారు, చల్లగరిగే హైస్కూల్ విద్యా కమిటీ %జుఇ% చైర్మన్ కనుకుల ప్రభాకర్ గారు, సాగర సంగం జిల్లా కోశాధికారి పోలంపల్లి సుధాకర్ గారు , సాగర సంగం గ్రామ అధ్యక్షులు పోలంపల్లి అనిల్, కాటిపెల్లి సదానందం, కొల్లూరి రాకేష్, పోలంపల్లి రాజు, పోలంపల్లి శ్రీనివాస్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 19 :



మెదక్ జిల్లా. శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన బండారు లక్ష్మి -శ్రీనివాస్ దంపతుల కుమార్తె భవ్య - శ్రీనివాస్ పెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించన ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష - గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్దికుంట లో మహాశివారాత్రి కి బ్రాహ్మం గారి నాటక ప్రదర్శన.

రామారెడ్డి మద్దికుంట లో మహ శివరాత్రి బ్రహ్మము గారి నాటక ప్రదర్శన
ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి



ఆహ్వానము. మద్దికుంట గ్రామ భక్తులకు ప్రజలకు అందరికీ పేరుపేరునా శ్రీ వీర బ్రహ్మంగారి చరిత్ర నాటకము ప్రారంభం మహా శివారత్రి రోజు రాత్రి 9 గంటలకు రోజు పూర్తి నాటకము జరుగును కావున గ్రామ భక్తులు ప్రజలు పెద్దలు అందరూ పాల్గొనిఈ ఒక్క నాటక ప్రదర్శన చూసి భగవంతుని ఆశీస్సులు పొందండి .. ఇట్లు.. శ్రీ వీరబ్రహ్మం గారి భజన మండలి గ్రామం మద్దికుంట. ప్రజల తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి.

## జై ఆంజనేయ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ దుర్గా ఎస్టేట్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "జై ఆంజనేయ టిఫిన్ సెంటర్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ సందర్భంగా నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్


ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...ఛత్రపతి మహారాజ్ వీరత్వానికి ప్రతీక అన్నారు..అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అన్నారు..ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ మహారాజ్ అన్నారు..యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,శివకుమార్ గౌడ్,గుమస్త మధుసూదన్,అశోక్, రషీద్ బేగ్, పులి రాజు,రాజు యాదవ్,గణేష్,మురళి క్రిష్ణ, లాల్ మహమ్మద్ భాస్కర్,కృష్ణ యాదవ్,నరేష్ గౌడ్,సుజిత్ రెడ్డి,అఖిల్,సంతోష్ యాదవ్,నరేందర్,ఈగ ఆంజనేయులు, కొండయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి19, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటమ్మ - కీ,,శే,, అంజయ్య గార్ల కుమారుడు (రావుల విజయ్ ) గారి వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు కొండమల్లేపల్లి నల్గొండ రోడ్డు విజయ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీ ముత్యాల సర్వయ్య,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసీ సైదులు, మాజీ ప్రజప్రతినిధులు,నాయకులు ఉమామహేశ్వర్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే, కరీంనగర్ ఎంపీ. శివాజీకి ఘనంగా జయంతి వేడుకలు

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.



వీర శౌర్య పరాక్రమంతుడు, హిందూ స్వరాజ్య సంస్థాపకుడు, భారతమాత వీర పుత్రుడుహిందూ హృదయ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిలి సందర్భంగా కరీంనగర్ లోని పార్లమెంటు కార్యాలయంలో గౌరవ కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారితో కలిసి ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిలి పాల్గొన్నారు

## నామినేటెడ్ పదవి కోసం మంత్రిని కలిసిన మహేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



నగర పరిధిలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ బుధవారం హనుమకొండ రాంనగర్ నివాసంలో అటవీ,పర్యాటక మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు తప్పకుండా ఈ విషయంలో చొరవ తీసుకొని బాధ్యత గల నామినేటెడ్ పదవి ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి రాధాకృష్ణ,సౌరం అభిలాష్,కోగిల సుధాకర్ పాల్గొన్నారు.

## కే జి బి వి పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి ఫిబ్రవరి 19:-

వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలను అనుసరించి చిన్నంబావి మండలంలోని కేజీబీవీ పాఠశాలను కొప్పునూర్ గ్రామంలోని ఎస్సీ హాస్టల్ ను మండల ప్రత్యేక అధికారి శ్రీ రఘునాథ రెడ్డి పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా పిల్లలకు ఏర్పాటు చేస్తున్న ఆహారం తయారీలో వడ్డించడంలో తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం ఇస్తున్నారా అదేవిధంగా కూరగాయలు మరియు ఇతర వంట సామాగ్రి రేషన్ మరియు అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఎమ్ పి డి ఓ గుండ్ల రమణ రావు, పంచాయతీ అధికారి మరియు సంబంధిత పంచాయతీ కార్యదర్శి పాల్గొనడం జరిగినది.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

**ప్రజా గొంతుక ప్రతినిధి /శాయపేట (ఫిబ్రవరి 19)**



హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు లు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రానున్న బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి భూపాలపల్లి జిల్లా అభవృద్ధికి కృషి చేయాలన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి తెలిపారు దీంతో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" లో సత్తాచాటిన తేజశ్రీ , ఖుషీశర్మ లను అభినందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ "చిన్నారి తేజశ్రీ అండ్ ఖుషీ శర్మ" లు ఇటీవల బిర్లా ప్లానిటోరియం నందు కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025" అవార్డు గ్రహీత చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గౌడ్ చిన్నారి తేజశ్రీ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ లు దుర్గారావు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో ఉపాధి హామీకి 2 . 50000 కోట్లు కేటాయించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి19,కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి బడ్జెట్లో 2.50000 కోట్లు కేటాయించి రోజు కూలి 600 రూపాయలు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొండమల్లేపల్లి మండలం కొలుపుంతలపాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశం లో కూలీల సమస్యలు తెలుసుకుని అనంతరం కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1 పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేవలం 86 వేల కోట్లు ఉపాధి హామీ కేటాయించటం వల్ల ఉపాధి హామీ కూలీలను పనికి దూరం చేయటం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అమలు చేస్తున్న ఉదయం సాయంత్రం రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు తీసే విధానం వల్ల గ్రామీణ ప్రాంతంలో ఏజెన్సీ ఏరియాలో ఇంటర్నెట్ సపోర్ట్ చేయక పోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ కాక పోవడంతో నేటికీ వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఉన్నదని కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడం వల్ల మూడు గ్రామపంచాయతీలు ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఫోటోలు అప్లోడ్ చేయలేని పరిస్థితి ఉన్నది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 86 నుండి రెండు లక్షల 50 వేల కోట్లు పెంచి రోజు కూలి 600 రూపాయలు 200 పని దినాలు పెంచి పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింప చేయాలి సీనియర్ మేట్లను నియమించాలి ఫోన్ అప్లోడ్ చేసే విధానం రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు ఏ వెంకటయ్య కూలీలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి19, కొండమల్లేపల్లి.



దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామానికి చెందిన నల్ల లక్ష్మమ్మ - రాములు గార్ల కుమారుడు (నర్సింహా ) గారి (రిసెప్షన్)వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు దేవరకొండ డిండి రోడ్డు వైష్ణవి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుబ్బ చరణ్,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు నష్టం కలిగితే గాని ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారా.

గ్రామస్తులు వేడుకున్న పట్టించికోనరా జరెండు నియోజకవర్గ ఎమ్మెల్యే లు. మరియు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.
అధికారులు ఇంత నిర్లక్ష్యం వచ్చేది శివరాత్రి ప్రయాణం ఎలా చేయాలి భక్తుల ఆవేదన
మద్దికుంట.ఇసన్నపల్లి గ్రామాల లింకేజి రోడ్డు.కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట. ఇస్సన్న పల్లి గ్రామాల లింకు రోడ్డు ఈ రోడ్డు పై ప్రయాణికుల రద్దీ రోజు రోజు కి పెరుగుతున్నది మద్దికుంట గ్రామంలో మహాశివరాత్రికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు కావున ఈ రోడ్డుపైన ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది దాదాపుగా ఈ రోడ్డు పాడైపోయి రెండు సంవత్సరాలు గడుస్తుంది కానీ ఎలాంటి పాలకులు గాని అధికారులు కానీ పట్టించుకోవడం లేదు ఇప్పుడు వచ్చేది శివరాత్రి పండుగ ఉంటుంది ఇప్పటికైనా మరమ్మత్తులు చేసి లేదా తాత్కాలికంగా ఏదైనా మట్టితో పోసి ఈ రోడ్డును బాగు చేయగలరని భక్తులు మన గ్రామస్తులు కోరుతున్నారు కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలను కూడా భక్తులు వస్తారు పక్క జిల్లాల నుండి పక్క రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు మరియు విఐపి లు కూడా చాలా మంది వస్తుంటారు పోతుంటారు దర్శనానికి బుగ్గల మాడయానికి కనీసం మహాశివరాత్రి కి అయినా ఈ రోడ్డును తాత్కాలికినైనా కొద్దిగా మరవంతులు చేయాలని భక్తులు మరియు గ్రామస్తులు కోరుతున్నారు ఎన్నిసార్లు ఎంతోమంది అధికారులకు గాని నాయకులకు గాని వినతి పతలు ఇచ్చిన పండించుకోవడం లేదు మరి మద్దికుంట మీద ప్రేమ లేదా లేక రోడ్డు మీద ప్రయాణించే వాళ్ళందరూ పరలోకం చేరుకోవాలని కోరుకుంటున్నారా రోడ్డుపైన ప్రయాణించే భక్తులు పక్క జిల్లాలను కాకుండా పక్క రాష్ట్రాలను కూడా కుటుంబ సభ్యులతో టూ వీలర్ వెహికల్ పై వస్తూ ఉంటారు వీఐపీలు ఎంపీలు ఎమ్మెల్యేలు వస్తూ ఉంటారు పోతా ఉంటారు ఏ కుటుంబ సభ్యులకి ఏం జరిగిన కానీ వాళ్ళ కుటుంబం రోడ్డు పాలు అయితే మనమేం చేయగలుగుతాం చెప్పండి దయచేసి రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మరి అధికారులు కలిసి ఇరగడం తాత్కాలికంగా మట్టితో గాని డాంబర్ తో గానిపూర్తి చేయగలరని భక్తులు కోరుతున్నారు వచ్చేది మహాశివరాత్రి కాబట్టి చాలామంది భక్తులు పక్క రాష్ట్రాల నుండి పక్క జిల్లాలను కూడా వస్తుంటారు పోతుంటారు వీఐపీలు ఎమ్మెల్యేలు ఎంపీలు మాజీ ప్రతినిధులు ప్రజాప్రతినిధులు చాలామంది వస్తుంటారు వాళ్ళ కుటుంబంలో ఎవరికైనా ఏమైనా జరిగితే మనం జరుగుతే మన ఎలా దయచేసి ఈ రోడ్డును తొందరగా పూర్తి చేయగలరని గ్రామస్తులు కోరుతున్నర్

# నూతన ఆర్.టి.ఏ మెంబెర్ కు శుభాకాంక్షలు తెల్పిన కొలన్‌హన్మంత్ రెడ్డి

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్. టీ. ఏ ) మెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి కి హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డికి సహకరించిన హన్మంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామస్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శశాంత్ (బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ వేశధారణ చిన్నారులను సన్మానించిన రామకోటి సంస్థ

వీరుడు, శూరుడు హిందువుల పాలిట దేవుడు శివాజే భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు శివాజీ జయంతి సందర్భంగా గజ్వేల్ హైదవ సోదరుల ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో జై శివాజీ జై భవాని నినాదాలతో భారీ ర్యాలీ తీశారు.



ఈ ర్యాలీలో శివాజీ వేశధారణలో కొందరు చిన్నారులు వారి ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. వీరి ప్రతిభకు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ వీరుడు ,శూరుడు హిందువుల పాలిట దేవుడు అని అన్నారు. తిగుల్ గ్రామంలోని గాయత్రీ విద్యాలయంకు చెందిన శ్రీవర్ధన్ రెడ్డి, హర్షిత, వైష్ణవి, చరణ్, మనీష, కీర్తన, అన్విత, పృథ్వీరాజ్ విద్యార్థులు శివాజీ వేషంలో అద్భుతంగా రానించారన్నారు. అందుకే రామకోటి సంస్థ ద్వారా వారిని సన్మానించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, నాయిని సందీప్, గంగిశెట్టి రవేందర్, కాశబోయిన సందీప్, గోలి సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరానికి అపూర్వ స్పందన

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 19 ఫిబ్రవరి 2025.



చెన్నారావుపేట మండల కేంద్రంలో , శంకర కంటి హాస్పటల్ ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలం లోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్ళు హాజరైనారు. వీరిలో కంటి చూపు సమస్య వున్న వాళు ్ళ 62మంది కంటి ఆపరేషన్ కి సెలెక్ట్ కావడం జరిగింది.. వీరిని హాస్పటల్ యాజమాన్యం వారు హైదరాబాద్ లోని శంకర హాస్పటల్ కి బస్ లో తీసుకొని ఉచితంగా కంటి ఆపరేషను చేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ , స్థానిక పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డి , ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి, నర్సంపేట కో - ఆర్డినేటర్ పాలడుగుల శివ, నెక్కొండ కో ఆర్డినేటర్ కొమ్మలు , ప్రగతి సేవా సమితి రీజినల్ కో ఆర్డినేటర్ చేడుపాక వెంకన్న/ ఫైనాన్స్ మేనేజర్ బరిగేల రాజ్ కుమార్ గారు మరియు వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ లో స్టేట్ ర్యాంకులు సాధించిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.

ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.






భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం మండలం అశ్వాపురం: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జనవరి 5న ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్స్ 2024 - 25 టాలెంట్ టెస్ట్ లో స్టేట్ 5వ ర్యాంక్ ను రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఆరో వ తరగతి చదువుతున్న టి సిరి చందన, జిల్లా రెండవ ర్యాంకును ఐదవ తరగతి చదువుతున్న ఎం గౌతమ్, జిల్లా మూడవ ర్యాంకును మూడవ తరగతి చదువుతున్న ఎస్ మోక్షిత్ సాధించినట్టు రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ తెలిపారు. వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ర్యాంకుల ప్రదాన సభలో వీరికి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి, సిబిఐ ఎసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా మెమెంటో, సర్టిఫికెట్లు అందుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల సత్యా గార్డెన్స్ లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్.పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ..మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని కోరారు..నరేందర్ రెడ్డి గారు విద్యావేత్తగా , సామాజిక వేత్తగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు..ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తున్నారని తెలిపారు..శాసనమండలిలో పట్టభద్రుల తరపున గళం వినిపించడమే గాక, వారి సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డి గారు కృషి చేస్తారని అన్నారు..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ నోటిఫికేషన్స్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు..రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు..విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అంకితభావంతో పని చేస్తున్నారని తెలిపారు..ఈ నెల 27 వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు విజ్ఞప్తి చేశారు..ఈ ఆత్మీయ సమ్మేళనంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గారు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు గారు, డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గారు, కామారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## తడ్కల్ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతివేడుకలు

ప్రజా గొంతుక న్యూస్




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టీ మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఛత్రపతి శివాజి యువజన సంఘం అధ్వర్యంలో శివాజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు తెలుగు బజన తదనంతరం శివాజి మహారాజ్ జయంతి కార్యక్రమం మధ్యాహ్నం 1 గంటల నుండి 2 వరకి హ బా పా శ్రీ చైతన్య మహారాజ్ ( వడగావు కార్) ప్రవచనము తర్వాత అన్న ప్రసాద వితరణ నిర్వహించారు సాయంత్రం 4 గంటలకు గ్రామంలో శోబయత్ర నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువజనసంగం నాయకులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కొలిపాక వెంకటస్వామి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గ పంతొమ్మిదోవ డివిజన్ లో రాష్ట్ర కారదర్శి గోగికార్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం యం ఎల్ సీ గా బరిలో ఉన్న (టి ఎస్ సి పి ఎం యు)అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామిని జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు గా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డా. కొలిపాక వెంకటస్వామి ని ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయడం జరుగుతుంది, అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు,బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన కాబట్టి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు.ఈ సమావేశంలో బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు,బేతి రాజు పద్మశాలి, ఎదులాపురం బ్రాహ్మచారి, ఆరికల రవి నేత, నాయకులు అల్లేపు శ్యామసుందర్ వడ్డెర,తదితరులు పాల్గొన్నారు.



## కాశీ విశ్వేశ్వర స్వామి పున :ప్రతిష్ఠ కు హన్మంత్ రెడ్డి కి ఆహ్వానం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం లోని లెనిన్ నగర్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి పున :ప్రతిష్ఠ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, రామ్ రెడ్డి, రాజి రెడ్డి, కుమార్, రామ్ నర్సయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్



విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్ లోని 33/11 కే.వి. ఉప కేంద్రము ను కలెక్టర్ సందర్శించారు. విద్యుత్ సరఫరా ఎక్కడి నుండి వస్తుంది, ఎంత మేరకు సరఫరా చేయబడుతుంది, ఒకవేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ చర్యలు ఎలా తీసుకుంటారు, ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉంటారు అనే విషయాలను విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్.శ్రావణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. 132/33 కే.వి. సబ్ స్టేషన్ కామారెడ్డి నుండి సరఫరా అవుతుందని, రెండు 5 ఏం.బి.ఏ. ట్రాన్స్ఫార్మర్స్ నుండి 33/11 కేవి సబ్ స్టేషన్ లోకి కన్వర్ట్ చేయబడి పలు మార్గాల గుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏసి, డిసి కంట్రోల్ ప్యానల్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ పంపిణీ నుండి వస్తున్న విద్యుత్ పలు మార్గాల గుండా సరఫరా చేయబడుతున్న వివరాలను ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. ఈ స్టేషన్ లో రౌండ్ ద క్లాక్ సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడిఈ కిరణ్ చైతన్య, ఏఈ వెంకటేష్, డిఈ ఏంఆర్టి నాగరాజు, ప్రొటెక్షన్ ఏడిఈ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాగొంతుక కథనానికి కు స్పందించిన రైల్వే జి ఎం. అరుణ్ కుమార్

ప్రజాగొంతుక. రామారెడ్డి ప్రతినిధి.

రంగంపేట్ గ్రామం లో రైల్వే స్టేషన్ గురించి ఎస్సి రైల్వే జి. ఎం అరుణ్ కుమార్ జైన్ కలిసి స్టేషన్ ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో రంగంపేట్, పోసానిపెట్, మోషంపూర్, ఇస్రోజీవాడి, గొల్లపల్లి, మార్కల్, వడ్లూర్ ఎల్లారెడ్డి ప్రజలు సుమారుగా 200మంది హాజరు అయినారు. గతం లో కూడా 2019 సం. లో గజానాన్ మల్యా గారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్ రెడ్డి హాజరైనారు..

## మహబూబ్ నగర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణప్రజా గొంతుక /తంగారెడ్డి జిల్లా బ్యూరో



మహబూబ్ నగర్‌లోని ఎలికట్ట చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణ, హాజరయ్యారు. ఆమెతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, యువ మోర్చ రాష్ట్ర నాయకులు వంశి కృష్ణ, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీకే అరుణ,మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన ధర్మ రక్షకుడని, హిందూ దేవాలయాలను కాపాడేందుకు, హిందూ మహిళల రక్షణ కోసం జీవితాంతం పోరాడిన యోధుడని కొనియాడారు. మొఘల్ చక్రవర్తుల కాలంలో హిందూ ధర్మంపై జరిగిన దాడులను గుర్తుచేస్తూ, లిశివాజీ తల్లి జిజియా బాయి ప్రేరణతో పెరిగి, ధర్మాన్ని పరిరక్షించేందుకు సమర్థుడైన రాజు అయ్యారని తెలిపారు. మహిళల రక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు.ఈ సందర్భంగా డీకే అరుణకి ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాధవ్ మరియు బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్ కలిసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహూకరించారు.కార్యక్రమం దేశభక్తి నినాదాలతో, శివాజీ గౌరవసూచక ప్రసంగాలతో ఉత్సాహంగా కొనసాగింది.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి ఎల్ భాస్కర్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 19/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్) ఎల్ భాస్కర్ నాయక్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి నిర్వహించారు . రికార్డులను పరిశీలించి వైద్యాధికారి డాక్టర్ ఈ.రాము మరియు స్టాఫ్ నర్స్ లు, పబ్లిక్ హెల్త్ మేనేజర్, ఫార్మసిస్టు , అకౌంటెంట్ /డీఈఓ మరియు ఏ ఎన్ ఎం లతో మాట్లాడుతూ సమస్యలేమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఉన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతిరోజు కూడా అనారోగ్యంతో వచ్చే రోగులను ఎక్కువగా చూడాలన్నారు పిల్లలందరికీ కూడా వ్యాక్సినేషన్ సక్రమంగా చేయాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా హాస్పిటల్ నడిపించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మందులను సక్రమంగా అందించాలని తెలిపారు బీపీ షుగర్ తో రోజుకు ఎంతమంది వస్తున్నారని వారి యొక్క రికార్డు నమోదు చేయాలన్నారు డాక్టర్ ఈ రాము మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు వ్యాక్సినేషన్ చేసేందుకు మాత శిశు ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు ఒక ఏఎన్ఎం హాస్పటల్ శుభ్రపరిచేందుకు ఇద్దర్నీ ఇవ్వగలరని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో (స్టాఫ్ నర్స్ )లు బడికెల.శంకరమ్మ , బి .రాజేశ్వరి, (పబ్లిక్ హెల్త్ మేనేజర్).వి.శ్రీనివాసరావు, (అకౌంటెంట్/ డిఇఓ) ఎం.స్ఫూర్తి కుమారి, బి దిలీప్ ఫార్మసిస్ట్ కే సుస్మిత ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావం భాస్కర్ గౌడ్

సిసి రోడ్ పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





కేశంపేట, నిడుదవెల్లి:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు. బుధవారం నిడుదవెల్లి గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిధుల కొరత లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల ప్రగతిలో పక్కా రోడ్లు, మంచినీటి సదుపాయాలు, పల్లె ప్రగతి పథకాలు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అమీర్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు అరుణమ్మ, మాజీ అధ్యక్షుడు బడక మల్లయ్య, దిద్దుల ముత్యాల, దిద్దెల జంగయ్య, ఆకుల రామకృష్ణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ కాజా పాషా, సిల్వర్ చంద్రయ్య, రోయ్యల జంగేశ్, బైండ్ల నరసింహ, బోడ మల్లేష్, నసీర్, యాదయ్య, దిద్దుల ప్రవీణ్, కసాబ్ గోపాల్, బోడ కృష్ణయ్య, వెంకటయ్య, బాలకృష్ణ, అంజయ్య సహా గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామంలో మంచి ఉత్సాహాన్ని నెలకొల్పింది.

# పిల్లుట్ల గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో చత్రపతి శివాజీ 395వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు యువకులు మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు. జై జై శివాజీ. జై శివాజీ భారతదేశం గర్వించదగ్గ చత్రపతి శివాజీ మహారాజ్ మహావీరుడు రాయగడ్డు రాజధానిగా సొంత రాజ్యాన్ని స్థాపించాడు రాజు కావడానికి తగు అర్హతలు లేవని బ్రాహ్మణులు ఈసరించిన అవమానించిన అందుకు కృంగిపోకుండా పట్టుదలతో పోరాడి పరిపాలన పగ్గాలు చేపట్టాడు కేవలం రాజుగా పేరు తెచ్చుకోవడం కాదు ప్రజలలో హృదయాల్లో నిలుపుకునే స్థానాన్ని సంపాదించుకున్న మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతుల పక్షాన నిలిచిన వీరుడు తన రాజ్యంలో మహిళలకు రక్షణ కల్పించాడు. 1630 ఫిబ్రవరి 19వ తారీఖున వైశాఖ మాస శుక్లపక్ష తదినాడు పూణే జిల్లాలోని జొన్నార్ పట్టణం దగ్గర గల శివనేర్ కోటలో జిజియా బాయ్ %ఒ% షాహాజులకు ముందు పుట్టిన వారు అందరూ మృతి చెందగా ఆమె పుట్టిన మూడో సంతానమే ఆమె పూజించే ఆరాధ్యదైవమైన శివయ్య పార్వతి అయిన జి జి భాయ్ ఆయనకు శివాజీ అని నామకరణం చేయడం జరిగింది. అలాగే తన చిన్నతనంలోనే విద్యాబుద్ధులు మరియు రామాయణం మహాభారతం లాంటి ఇతిహాసాలు పురాణాలు చెబుతు తన చిన్నతనంలోనే విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని మొగలాల్ సామ్రాట్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి మరాఠా సామ్రాజ్యాన్ని తెచ్చిన మహావీరుడు మహాశుధుడు మన భారతదేశానికి వన్నెతెచ్చిన మహా గొప్ప శాలి మన చత్రపతి శివాజీ మహారాజ్.

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మాల సంఘం సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం 19 ఫిబ్రవరి 2025



ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి తమ్ముడు వెంకట్ రెడ్డి సతీమణి ప్రస్తుత ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నయ్య బండారి వెంకట్ రెడ్డి గారి సతీమణి బండారి పద్మ 15వ తేదీన అకస్మాత్తుగా కాలం చేసిన విషయం విధితము. ఈరోజు బండారు అగ్రికల్చర్ ఫామ్ హౌస్ లో బండారి వెంకటరెడ్డి సతీమణి బండారు పద్మ దశ దిన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి బండారు వెంకటరెడ్డి గారిని కలిసి బండారు పద్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరచడం వారి కుటుంబానికి దేవుడు మరింత ధైర్యాన్ని చేకూర్చాలని కోరుకుంటున్నామని తెలిపారు . అలాగే ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరుస్తూ భగవంతుడు వారికి ధైర్యం చేకూర్చాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ మాల సంఘం అధ్యక్షులు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాజీ అధ్యక్షులు కొండ్ర రాములు సీనియర్ నాయకులు కొంగర. రామచంద్రం ,రామ్ నరసయ్య సభ్యుడు మంచినీళ్ల శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది

# చిన్నవార్వాల్ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు

గండీడ్ ఫిబ్రవరి 19 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం



చత్రపతి శివాజీ మహారాజ్ 1630 సంవత్సరం ఫిబ్రవరి 19 న వైశాఖ మాస శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్నం దగ్గర శివనేరి కోటలో షాహాజి జిజియా బాయి దంపతులకు జన్మించాడు వీరు మహారాష్ట్రలోని వ్యవసాయం చేసుకునే కుటుంబానికి చెందినవారు శివాజీ తల్లి జిజియా బాయి క్షత్రియ వంశానికి చెందిన ఆడపడుచు శివాజీకి ముందు పుట్టిన అందరూ మృతిచెందగా పూజించే దేవత అయిన శివై పార్వతి పేరు శివాజీకి పెట్టింది షాహాజి నిజాంలను ఓడించి గెలుచుకున్న ప్రాంతాల్లో సామ్రాజ్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నిస్తుండగా మొగలులు ఆదిల్షాతో కలిసి షాహజీని ఓడించారు షాహజీ పూణేలో తన జాగిరు వ్యవహారాలను తన భార్యకు అప్పగించి శివాజీకి రాజనీతి వ్యవహారాలను నేర్పడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలిసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి బెంగళూరు జాగీర్ కు వెళ్ళాడు శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన ప్రజల పైన ప్రేమ కలుగునట్లు యుద్ధభక్తులు నేర్పించి చిన్నప్పటినుంచి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీర లక్షణాలు మొలకింపజేసింది పరమత సహనం స్త్రీల పట్ల గౌరవం తన తల్లి వద్దని నేర్చుకున్నాడు తన తండ్రి పొందిన పరాజ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆనాటి కాలంలో శివాజీ యుద్ధ మరియు సకల విద్యలు తెలుసుకున్న శివాజీ మరాఠ సామ్రాజ్య స్థాపన లక్ష్యంగా తన వ్యూహాలు మొదలు పెట్టాడు కొన్నాళ్లకు 50,000 మంది బలగంతో దక్షిణ రాష్ట్రాలపై దండయాత్ర చేసి వెల్లూరు గింగీ వివిధ ప్రాంతాలను సొంతం చేసుకున్నాడు సుదీర్ఘ యుద్ధ కాలంలో ఎన్నో యుద్ధాలు చేసిన పవిత్ర స్థలం ధ్వంసం చేయలేదు యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేని వారికి స్త్రీలకు పసివారికి సహాయం చేశాడు శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి అని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాటు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విధంగా గౌరవించబడ్డారు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం అంకితభావంతో మచ్చలేని వ్యక్తిత్వంతో ప్రజలందరికీ మరియు హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి విశాల మరాఠీ నెలకొల్పిన చత్రపతి శివాజీ ఏప్రిల్ 3, 1680 సంవత్సరం న రాయగడ్ కోటలో మరణించాడు.కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కె.మల్లేష్,కె.వెంకటయ్య,కె సికిందర్, దాసరి వెంకటేష్ (ఖరాబర్ ), చిట్యాల చిన్న కృష్ణయ్య, వెన్నచేడ్ బాలకృష్ణ, గొడుగు కృష్ణ,మంగలి రామకృష్ణ, సానేం రాజు, చిట్యాల శ్రీనివాస్, చిట్యాల పెద్ద కృష్ణయ్య, కొండమోని శ్రీహరి, కొండమోని హనుమంతు, పల్లె రమేష్, నంచర్ల కృష్ణ, నంచర్ల చెన్నయ్య, గడ్డమీది కేశవులు, గడ్డమీది ఆంజనేయులు, దాసరి రాములు, సానేం పవన్, కార్తీక్ గౌడ్, బోయిని మహిపాల్, గొల్ల వెంకటేష్%ఒ%శ్రీశైలం, కట్టెల సాయిరాం, పి వెంకట్ రెడ్డి గొల్ల చెన్నయ్య గళ్ళ కేశవులు అంగడి భాను మరియు శివ స్వాములు బృందం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డైరక్టర్ పీపీ వేంకటేశ్వర రావు కు గుర్తింపు కార్మిక సంఘం నాయకుల సన్మానం

సింగరేణి అభివృద్ధి కి కొత్త బాయిలు తీసుకురండి గుర్తింపు సంఘం నాయకుల ఆకాంక్ష.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 19 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) సింగరేణిలో నూతనంగా డైరెక్టర్ పి పి బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. గతంలో ఆయన పీవీకే గని మరియు వికె 7 గని ఏజెంట్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణిని మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి. వీరస్వామి, కేజిఎం ఏరియా మరియు కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు కామ్రేడ్ ఎస్. వి. రమణమూర్తి, కామ్రేడ్. జె.గట్టయ్య, కే జి ఎం ఏరియా మరియు కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కామ్రేడ్ కత్తెర్ల రాములు, కామ్రేడ్ క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్ ఎస్ నాగేశ్వరావు, కామ్రేడ్ సందెబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ జే. రమేష్ , మరియు కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ హాజరై సన్మానించడం జరిగినది.


# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు

3 రోజులకు గాను 998 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు పూర్తి.

కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తాం.

డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.%ఒ%హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్.

ప్రజా గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:%–



%షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.%ఒ%హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర వైద్యులు, ఆర్.బి.ఎస్.కె టీములు సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కంటి చూపులో సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఉచితంగా అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 3 రోజుల పరీక్షలు నిర్వహించగా మొదటి రోజు 278,రెండో రోజు 350 ,మూడో రోజు 370 , మొత్తం విద్యార్థులు 998 మంది కంటి చూపు పరీక్షలు పూర్తి చేశామని పేర్కొన్నారు. కంటి సమస్యలను గుర్తించి వారికి అవసరమైన కళ్లద్దాలను ఉచితంగా అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. విద్యార్థుల ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో కంటి సమస్యలను తొలుత దశలోనే గుర్తించి, వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సహాయపడుతుందనీ తెలిపారు.ఆర్.బి.ఎస్.కె టీములు ఆమనగల్, మహేశ్వరం, శంషాబాద్, షాద్ నగర్ డివిజన్లకు చెందిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించి, తిరిగి వారి గ్రామాలకు పంపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ పద్మలత, పి.ఎం.ఓ.ఓ చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఇతర వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాజీ స్ఫూర్తిని గుండెల్లో పెట్టుకోవాలి...మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్

- ధీరత్వానికి నిలువెత్తు నిదర్శనం చత్రపతి శివాజీ  పెద్దపులినాగారంలో ఘనంగా 395వ శివాజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక,ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు  చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, మంచితనం, ధర్మస్థాపనకై చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ యువకులు పేర్కొన్నారు. మహనీయుడి జయంతి సందర్భంగా వెలిజర్లలో ఆయన ప్రతిమకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...భారత జాతి వీరత్వానికి ప్రతీకగా శివాజీ నిలిచారని, దేశం గర్వించే మహనీయుడు అని కొనియాడారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు యువతరానికి దిక్సూచిగా ఉంటాయని తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని, ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ నేటి సమాజానికి అందించినప్పుడే నిజమైన ఘన నివాళులుగా అవుతుందని పేర్కొన్నారు.ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ, నేటి సమాజానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని కొనియాడారు. ఈ వేడుకల ద్వారా శివాజీ మహారాజ్ జీవితం మరియు సేవలను గౌరవించడం, ఆయన విలువలను నేటి తరానికి అందించడం జరిగింది.శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కేవలం ఒక సందర్భం కాదు, అది భారతీయులలో దేశభక్తి మరియు ధైర్యాన్ని మరింత పెంపొందించే ఒక అవకాశంమణి,ఆయన జీవితం మరియు సిద్ధాంతాలు నేటికీ తరాలకు  స్ఫూర్తిని రగిలిస్తూ...భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని, శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, మంచితనం, ధర్మస్థాపనకై చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామ యువకులు పేర్కొన్నారు. మహనీయుడి జయంతి సందర్భంగా పెద్దపులి నాగారం గ్రామంలో  ఆయన ప్రతిమకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...భారత జాతి వీరత్వానికి ప్రతీకగా శివాజీ నిలిచారని, దేశం గర్వించే మహనీయుడు అని కొనియాడారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు యువతరానికి దిక్సూచిగా ఉంటాయని తెలిపారు. నవతరానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని, ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ నేటి సమాజానికి అందించినప్పుడే నిజమైన ఘన నివాళులుగా అవుతుందని పేర్కొన్నారు.ఆయన చేసిన గొప్ప కార్యాలను గుర్తుచేసుకుంటూ, నేటి సమాజానికి స్ఫూర్తినిచ్చే వ్యక్తిత్వం శివాజీదని కొనియాడారు. ఈ వేడుకల ద్వారా శివాజీ మహారాజ్ జీవితం మరియు సేవలను గౌరవించడం, ఆయన విలువలను నేటి తరానికి అందించడం జరిగింది.శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కేవలం ఒక సందర్భం కాదు, అది భారతీయులలో దేశభక్తి మరియు ధైర్యాన్ని మరింత పెంపొందించే ఒక అవకాశంమణి,ఆయన జీవితం మరియు సిద్ధాంతాలు నేటికీ తరాలకు  స్ఫూర్తిని రగిలిస్తూ...భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ  యువకులు, పెద్దలు, కుండే.కుమార్, గణపురం మహేందర్, గొల్లూరి.శ్రీశైలం, బూర్గుల నవీన్ కుమార్, కుండే సురేష్, బొమ్మ దేవేందర్, వర్కల పాండు, చెన్న సంతోష్, చెన్న. సంజీవ, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది మరియు  ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని, శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు
ప్రజా గొంతుక న్యూస్ మేడిపల్లి మండలం



భారతదేశం అంతటా గర్వించదగ్గ గొప్ప యోధుడు చత్రపతి శివాజీ గా ఖ్యాతి పొందిన శివాజీ రాజే బోస్లే పశ్చిమ భారతదేశ చరిత్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడు. భారతమాత ముద్దుబిడ్డ .స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు . యుద్ధంలో ఓడిపోయిన పిల్లలను స్త్రీలను తన సొంత పిల్లలాగా స్త్రీలను తన సొంత తల్లి లాగా భావించి వారిని గౌరవించిన గొప్ప మహోన్నత వ్యక్తి ఈరోజు ఆయన గుర్తు చేసుకోవడం ఒక గొప్ప విషయం అన్నారు రాములు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్గన్పూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు  బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దండోరా 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో సహకరించిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు,వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులు,మరియు ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, పోలీసు వారికి ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఎస్సీ వర్గీకరణ ఆగస్టు 1 వ తేదీ 2024 రోజున గౌరవ సుప్రీంకోర్టు పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి  ఆమోదింప చేసినది తీర్పు వెలువడిన   అర్ధ గంట సమయంలోనే  తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి గారు సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం జరిగినది రిటైర్డ్  జడ్జ్ షమీం అక్తర్ గారితోఏక సభ్య కమిషన్ వేయించి సుమారు నాలుగు నెలల కాల వ్యవధిలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం జరిగినదిలి కానీ ఎస్సీ  వర్గీకరణ ప్రక్రియలో జరిగిన లోపాలను గురించి వాటిలో సరిదిద్దాల్సిన అంశాల మీద  గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన సలహాలు సూచనలను స్వీకరించి లోపాలను సవరిస్తానని మాదిగ మరియు ఉపకులాల వారికి న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కావున లిరేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకంగా దండోరా ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నాం త్వరలో జరగబోయే  వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరు కూడా సిద్ధంగా ఉండి  ఆ యొక్క  కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ,  ఎండి శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు, హనుమకొండ మనోజ్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలుక రాజు ఎంఆర్పిఎస్ మండల ప్రధాన  కార్యదర్శి, కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు  కొట్టే అబ్బాస్, పుట్ట నరేష్, రిపిక మహేష్,కామపాటి స్వామి, చిలుక అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## కలగానే మిగిలి పోతున్న మెడికల్ ఉద్యోగస్తులు 20 సంవత్సరాలుగా ఎదురుచూపులు

-ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్


ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



నేషనల్ హెల్త్ మిషన్ లో 2000 సంవత్సరం నాటినుండి కేంద్ర ప్రభుత్వము 60  శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం కేంద్ర రాష్ట్రాలుకలిపి 100 నిధులతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను నడిపిస్తున్న ప్రభుత్వాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులను దేశవ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా వివిధ భాగాలలో ఉద్యోగులను నియమించింది నాటినుండి నేటి వరకు అరాకొర వేతనాలతోనే కుటుంబాలను నడిపించుకుని నడిపించుకోలేక నేటి వరకు ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు కానీ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు ప్రభుత్వ పరిపాలన కొనసాగించినప్పటికీ ఆనాటి నుండి నేటి వరకు ఏ ఒక్క ప్రభుత్వం అధికారరాజ్యం ఏలినప్పటికీ కనీస వేతనాల చట్టం ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వాలు నేటి వరకు అమలు చేయలేక పోయినాయి  జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అనిముద్దు పేరు పెట్టిన ప్రభుత్వాలువారి తోటి ఇన్ని సంవత్సరాలు వెట్టిచాకిరి చేపించుకున్నారే తప్ప వారిని మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా నేటి వరకు గుర్తించలేని పరిస్థితి  అధికారంలోకి వచ్చిన ఏ ఒక్క రాజకీయ ప్రభుత్వం కానీ కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ కాకపోగా మొన్న అధికారంలో ఉండి పోయిన బీఆర్ఎస్ పార్టీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మాటే ఉండదు అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగానే ఉంటారు అని చెప్పిన కేసీఆర్ పది సంవత్సరాల కాల పరిధిలో అనేక మార్పులు ఇంటికొక ఉద్యోగం అని మూడెకరాల భూమి అని అలాగనే ప్రతి ఒక్కరిని ధనవంతులుగానే చూస్తానని నిరుపేదలుగా ఎవరు ఉండరు నేర్పేద కార్మికురాలుగా ఎవరూ ఉండరు అని చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దోసుకు పోయి అధికారం కోల్పోయిన సంగతికి అందరికీ తెలిసిందే ఏఐటీయూసీ  ఎర్రజెండా ఆధ్వర్యంలో  అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ యావత్ భారత దేశంలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక 44 చట్టాలను కేంద్రంలో గత పది సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడలుగా విభజించి ఆదా నీ అంబానీ నల్ల కుబేరుల కంపెనీ యజమానులకు వత్తాసు పలికే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడు అని ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు నరేంద్ర మోడీబహిరంగ సభలలో అచ్చయ్య దీని ఆయేగా అని ప్రగల్ బలికిన నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ సమస్య దేశంలో ఉండదని కార్మికులు యధాయచ్చగా పని చేసుకోవచ్చని సంతోషంగా బ్రతకగలరని చెప్పినా మోడీ ఇప్పుడు కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడలను కంపెనీ యజమానులకు ఆదాని అంబానీలకు నల్ల కుబేరులకు నరేంద్ర మోడీ వత్తాసు పలకడం మానుకోవాలని తిరిగి యధావిధిగా 44 చట్టాలను పునరుద్దించాలని  అలాగే నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను  ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ డిమాండ్ చేశారు..

## తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కు సన్మానం

చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్. రాజయ్య మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా చూడాలన్నారు.అలాగే రాబోయే కాలం యూత్ కాంగ్రెస్ దే అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అన్నారు.

## ఎస్ఎస్సి ఇంటర్నల్ మార్కుల వివరాలను పరిశీలించిన పి నరసింహారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం జడ్పీహెచ్ఎస్ కొయ్యలగూడెంలో పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కొరకు మల్కాపురం హెడ్మాస్టర్ పీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు విచ్చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఇంటర్నల్ మార్కుల వివరాలను పరిశీలించడం జరిగింది.ఇంటర్నల్ వెరిఫికేషన్ బృందంలోని సభ్యులు శోభ రాణి గోవర్ధన్ రెడ్డి హాజరై విద్యార్థుల మార్కులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సల్వాది దుర్గయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# షాద్ నగర్ లో బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

బహుజనుల ప్రతినిధి ఛత్రపతి శివాజీ మహారాజ్" అని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో







షాద్ నగర్'"మనువాదుల ప్రతినిధి కాదు, బహుజనుల ప్రతినిధి %-% ఛత్రపతి శివాజీ మహారాజ్" అని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో బీఎస్పీ ఆధ్వర్యంలో షాద్నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ నేతృత్వంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన దొడ్డి శ్రీనివాస్ ప్రసంగిస్తూ,శివాజీ మహారాజ్ బహుజనుల ప్రతినిధి ఆయన మనువాద పీష్వా బ్రాహ్మణుల వారసుడు కాదని, బహుజన రాజ్యం కోసం పోరాడిన వీరయోధుడని పేర్కొన్నారు.శూద్రుడు అనే అక్కస్సుతో శివాజీని అవమానించారు %-% పట్టాభిషేక సభలో మనువాద పీష్వా బ్రాహ్మణులు ఎడమ కాలి బొటనవేలితో వీర తిలకం దిద్ది అవమానించారని వివరించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మనువాద వారసులే %-% ఈ రెండు పార్టీలు బహుజనుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నాయి అనిఆరోపించారు.శివాజీ మహారాజ్ కలలు కన్నది బహుజన రాజ్యం %-% బహుజన యువత శివాజీ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.జ్యోతిరావు పూలే, అంబేద్కర్ శివాజీ మహారాజ్‌కు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టారు %-% అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత ఐక్యంగా రావాలని కోరారు.షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ మాట్లాడుతూ.శివాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగించడం బహుజనుల బాధ్యత అన్నారు.బహుజన యువత శివాజీ మార్గంలో నడవాలి %-% ఆయన చూపిన దారిలో సమానత్వం కోసం పోరాడాలన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు,ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, యువనేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా,గాదిపాక మోజస్ నియోజకవర్గ కోశాధికారి,కొండేటి మహేందర్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జ్,శివగల ఆంజనేయులు ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు,నీరటి రాజు షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు,కోస్కి రాజు ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షులు,పొట్ట నరసింహులు మాజీ నియోజకవర్గ అధ్యక్షులు,కొండేటి శరత్ చమార్ యువనాయకులు,జయ ప్రకాష్ కమ్మదనం సెక్టార్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలు బహుజన యువతలో చైతన్యాన్ని పెంచేలా, శివాజీ మహారాజ్ స్ఫూర్తిని నేటి తరానికి చేరవేయాలనే లక్ష్యంతో నిర్వహించబడ్డాయి.

# దళిత ఆర్మీ జవాన్‌పైజరిగినదాడినిఖండించండి

ఎమ్మార్పీఎస్ డిమాండ్.. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్





దళిత ఆర్మీ జవాన్ పై దాడి చేసిన ఉమ్మినేని రమేష్ ని లగడపాటి సాయి లను రిమాండ్ చేసి,రౌడి షీట్ ఓపెన్ చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయియం అర్ పి ఎస్ యం ఎస్ యఫ్ ఖమ్మం జిల్లా కమిటీ రెండు రోజులలో చర్యలు ఉండకపోతే స్వయంగా మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం. చింతకాని పోలీస్ స్టేషన్లో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ, ఎస్సై ని సస్పెండ్ చేసి ఎస్సీ అట్రాసిటీ చేయాలని డిమాడ్ వైరా ఏసీపీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రెస్ మీట్చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ లో దళితులు అదే గ్రామానికి చెందిన అగ్ర కులాల మధ్య జరిగిన ఘర్షణల చింతకాని ఎస్సై సిఐ ఉమ్మినేని రమేష్ చెబితేనే మేము ఏ పనైనా చేస్తాం అవసరమైతే రౌడీ సీటు కూడా మీపై ఓపెన్ చేస్తామని బెదిరించి థర్డ్ డిగ్రీ ఉపయోగించి సెల్ ఏసి విచక్షణ రహితంగా దళితులను పోలీస్ స్టేషన్లో కొట్టించిన ఉమ్మినేని రమేష్ పై వెంటనే రౌడీ షీట్ ఓపెన్ చేసి దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన చింతకాని ఎస్ఐ మరియు వైరా సీఐని ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు అన్నారు.నేర ప్రవృత్తి కలిగిన రమేష్ ను వెంటనే అరెస్టు చేయాలి మనోజ్ పై మరో ఐదుగురు యువకులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, మాదిగ అన్నారు.బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన అరాచకవాది నేర ప్రవృత్తి కలిగిన కాంగ్రెస్ నాయకుడు ఉమ్మినేని రమేష్ పై వెంటనే రౌడీషీట్ ఓపెన్ రిమాండ్ కు పంపించాలని ఆర్మీ జవాన్ మరికొందరు యువకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని చింతకాని ఎస్ఐ వైరా సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాత్రి వైరా ఏసిపి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ను తాము కలిసినట్లు ఏపూరి వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం వారు ఏసిపి కార్యాలయంలో మాట్లాడుతూ ఎంతో నేర చరిత్ర మరియు గోవిందాపురం ఎల్ గ్రామంలో జరిగిన మర్డర్ కేసులో %లా%1 ముద్దాయిగా మరియు చైన్ స్నాచింగ్లు, గతంలో చింతకాని ఎస్ఐ ఉమా పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న ఉమ్మినేని రమేష్, కు చింతకాని మండలం నాగలవంచలో పెట్రోల్ బంక్ లో జరిగిన సంఘటనతో ఎటువంటి సంబంధం లేకున్నా పది రోజులపాటు పని కట్టుకొని బోనకల్లు మండలానికి చెందిన నేర చరిత్ర కలిగిన ఉమ్మినేని రమేష్ చింతకాని పోలీస్ స్టేషన్కు వెళ్లి అక్రమముగా ఐదుగురి యువకులపై కేసులు పెట్టించాడని విమర్శించారు.చింతకాని బోనకల్ పోలీస్ స్టేషన్లను ఉమ్మినేని రమేష్, కు అడ్డాగా మార్చిన చింతకాని ఎస్ఐ షేక్ నాగులమేరా యువకులపై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వైరా సీఐ సాగర్ ఎస్సై పై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మనేని రమేష్ నేర చరిత్రను వెంటనే పోలీస్ శాఖ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు గోవిందపురం ఎల్ గ్రామంలో ఉమ్మినేని రమేష్ ఆగడాలు నేర ప్రవృత్తి రోజురోజుకీ పెరిగిపోతుందని ఇటువంటి వ్యక్తికి పోలీసు శాఖ ఎందుకు అండగా ప్రోత్సహిస్తుందో పోలీస్ శాఖ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అమాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసిన సిఐఎస్ఐల పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నేర ప్రవృత్తి నేల చరిత్ర కలిగిన ఉమ్మినేని రమేష్ కు చింతకాని పోలీస్ స్టేషన్ అడ్డాగా మారిందన్నారు. న్యాయం కోసం బాధితులు పోలీస్ స్టేషన్కు వస్తారని కానీ చింతకాని పోలీస్ స్టేషన్ ను నేర స్వభావం కలిగిన ఉమ్మనేని రమేష్ కు అడ్డాగా పోలీసులు మార్చారని విమర్శించారు. వైరా ఏసిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు రెండు మూడు రోజుల వరకు వేచి చూస్తామని వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు కార్యక్రమాలను ప్రకటిస్తామని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు కొలిగిపోగు వెంకటేశ్వర్లు తురుగంటి అంజయ్య కూరపాటి సునీల్ చిలక నాగరాజు కోట హనుమంతరావు గద్దల వెంకటేశ్వర్లు వెంగళ కనకయ్య కోట కోటి చిర్ర ఉపేందర్ కొండూరి రాజేష్ కర్న రమేష్ కారుమంచి వెంకన్న బలవంతపు నరసింహారావు చాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికకు సరైనవసతులు కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి ముందు అశోక్



మేకల రాజాఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మధిర ఎస్సీ కాలనీకి చెందిన ఇల్లందులపాడు సమీపంలో ఉన్న దళితుల స్మశాన వాటికకు సౌకర్యాలు కల్పించాలి.దళితులకు సంబంధించిన స్మశాన వాటికకు చుట్టూ గోడ ఒక బోరు పంపు,రోడ్డు,కల్పించాలి స్మశాన వాటిక చుట్టూ గోడ లేకపోవడం వలన సమాధుల మీద బర్రెలు తొక్కుకుంటూ వెళ్తున్నాయి కావున అధికారులు స్పందించే చుట్టూ కాంపౌండ్ వాల్ అలాగే చేతి బోర్ పంపు వేయిస్తారని అధికారులను కోరడం జరిగింది.

# వివాహానికి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, రత్నాపూర్ గ్రామ కండెగారి తిరుమలేశా కూతురు మమత వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,చిక్కుడు బాలేష్, దొడ్లే భూమయ్య,ఉడుత శివయ్య,కండెగారి మల్లేష్,కండెగారి వెంకటేష్ ,గోపోల రాగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలి ఎస్ఆఫ్ఐ డిమాండ్

షాద్ నగర్ ఎస్ఆఫ్ఐ డివిజన్ అధ్యక్షుడుగా ఆర్తిక్,
ఉపాధ్యక్షులుగా సుమయిర్, శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్,
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో







రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని మరియు విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఆఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె. వై. ప్రణయ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ మౌనం ఎందుకు?విద్యార్థుల సమస్యలను మౌనంగా చూస్తూ ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఎన్నికల ముందు విద్యార్థులకు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక బిఆర్ఎస్ బాటలో నడుస్తోందని ఆరోపించారు.విద్యార్థులతో పెట్టుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిఆర్ఎస్ పరిస్థితినే ఎదుర్కొంటుందని హెచ్చరించారు. స్కాలర్‌షిప్‌లు, రీయాంబర్స్‌మెంట్ లేని దుస్థితి,కాలేజీ యాజమాన్యాలు పెండింగ్ బకాయిలతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వలేకపోతున్నాయి.స్కాలర్‌షిప్‌లు లేని కారణంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ ఇదే పరిస్థితి %-% కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా మారలేదు.10 నెలలు గడిచినా స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం దారుణం.గత మూడు సంవత్సరాలుగా ఫీజు రీయాంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండటంతో కాలేజీలు అద్దె కట్టలేక, ఎగ్జామ్స్ నిర్వహించలేక ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటున్నాయి. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.షాద్‌నగర్ డివిజన్ ఎస్ఆఫ్ఐ నూతన కమిటీ ఎన్నికలు రంగారెడ్డి జిల్లా ఎస్ఆఫ్ఐ అధ్యక్షుడు కె. వై. ప్రణయ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ డివిజన్ కమిటీ ఎన్నికలు జరిగాయి.కొత్త కమిటీ: అధ్యక్షుడుగా ఆర్తిక్,సెక్రటరీగా శ్రీకాంత్,ఉపాధ్యక్షులుగా సుమయిర్, శివశంకర్, సాగర్,సహాయ కార్యదర్శులుగా ఓంకార్, శివ సాయి, గిరిధర్ కమిటీ సభ్యులు: యస్వంత్, అదిల్, ఆఫ్సన్, సల్మాన్, నెహ్రూ, వినయ్, అశోక్, సమ్మి తదితరులు.విద్యార్థుల హక్కుల కోసం పోరాడేందుకు కొత్త కమిటీ సిద్ధంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలపై జోక్యం చేసుకోవాలని ఎస్ఆఫ్ఐ డిమాండ్ చేసింది.

# హమాలి అండ్ మిల్ వర్కర్స్ నాలుగో రాష్ట్ర మహాసభ పోస్టరావిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్






తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభను ఖమ్మంలో ఫిబ్రవరి 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని 19న మధిర వ్యవసాయ మార్కెట్ లో బుధవారం పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్( టి యు సి ఐ అనుబంధం ) రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దాదాపు 3 లక్షలకు పైగా వివిధ రంగాలలో అమాలే అండ్ విల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లై గ్రానైట్ మార్బుల్ ప్రభుత్వ,ప్రైవేటు గోదాంల్లో మార్కెట్, రైల్వే, ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలి, జట్టు ముఠా కళాసి దడవాయి పేరుతో వీరిని పిలుస్తారని రైస్ మిల్ ఆయిల్ దాల్ విత్తన శుద్ధి జిన్నింగు స్పిన్నింగ్ బిల్లులో పనిచేసే ఆపరేటర్స్ దినసరి మహిళా కూలీలుగా గుమస్తాలుగా కార్మికులుగా పనుల్లో కొనసాగుతారని ఆయన అన్నారు. ఎగుమతులు దిగుమతులు నిలపు దల చేస్తే,ఎక్కడ పని అక్కడ ఆగిపోతుందని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకీ గురవుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. పని భద్రత, హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీస్థితిలో కార్మికులు జీవిస్తున్నారని అన్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినా గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారుల దృష్టికి తెచ్చినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎలక్షన్లో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, హమాలి అండ్ బిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కనీస వేతనాలు నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోలు సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావించారనీ, కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందనీ, కనుక తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేప్ బోర్డు ఏర్పాటు చేసి నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలను ఉండే విధంగా రూపొందించాలని పిఎఫ్ ఈఎస్ఐ వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. హ మాలి అండ్ మిల్లు వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని పెండింగు జీవోలను విడుదలచేయాలని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలిపివేలన డిమాండ్ చేశారు. ఇట్లు బండారు భద్రయ్య, అధ్యక్షులు ఎలదండి బాబు కార్యదర్శి,టీ యు సి ఐ వైరా ఏరియా కమిటీ.

# 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్

పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.... కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న.... ఉప్పరి వెంకటేష్ 49 సంవత్సరాలు. తండ్రి రాజయ్య, వెంకటేష్, ఈరోజు ఉదయం 8:30 గంటలకి తన ఇంట్లోనే స్వర్గస్తులయ్యారు.. ఈ విషయం తెలుసుకున్న... మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, కుండే వెంకటేష్, పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శ్రీరాములు అందెల

రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు - శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 అల్మాస్ గూడ లోని వినాయక హిల్స్ కాలనీలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి ఆధ్వర్యంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ సారిధ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ముందుగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ మహారాజ్ జయంతి నాడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన శివారెడ్డిని మరియు మిత్ర బ్లడ్ బ్యాంక్ అభినందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్త దాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ 2 అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, విజయ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రమేష్ యాదవ్, మనోజ్, మహేష్ గౌడ్, రోహన్, మహేష్, అభిషేక్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చాపల గూడెం ముదిరాజ్,మత్స సహకార సంఘం కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని

చాపలగూడెం గ్రామానికి చెందిన గండి బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం ముదిరాజ్,మత్స సహకార సంఘ సభ్యులు తెలుసుకొని వారి కుటుంబానికి చాపలగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మరియు ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడంతో పాటు మత్స సహకార సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కలిపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పేర్కొంపల్లి మొగులయ్య ముదిరాజ్,సిద్దయ్య, సంఘ సభ్యులు చిట్టెల ఎంకప్ప, యాదయ్య,రాములు,యాదయ్య, ఆంజనేయులు,నర్సింలు, వెంకటయ్య,ఆంజనేయులు,సత్యం, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60,000 వేల రూపాయల చెక్కు డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నడు లేని విధంగా స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందజేయడం గర్వాంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,మండల పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం,హరినాథ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య,వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,రాము, చిన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్
ప్రజా గొంతుగా ఫిబ్రవరి 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర బడ్జెట్ పై వామ పక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం,సిపిఐ,సిపిఐఎంఎల్ మాస్ లైన్,పార్టీల ఆధ్వర్యంలో రహదారిపై ప్లకార్డులతో నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నవరపు కనకయ్య హాజరై మాట్లాడారు..దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ఊడిగం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య,వైద్య రంగాలకు వ్యవసాయ ఉత్పత్తులకు మొండి చేయి చూపిందని అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ లా లేదని కార్పొరేట్ దారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సు చార్జీలను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి దేశ ప్రజలకు ఆహార భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి గ్రామీణ ఉపాధి పనికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాసు లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నూఫా భాస్కర్ మాట్లాడుతూ...రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల సంస్థలను ఆస్తులను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ మహిళ శిశు సంక్షేమనికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఎస్కే యూసుఫ్,నరాటి రమేష్,నిమ్మల మధు,నకిరేకంటి నాగేశ్వరరావు,గోపగాని లక్ష్మీ నరసయ్య,గడ్డం వెంకటేశ్వర్లు,తేజవత్ జగ్గు,వీరు,ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్ గూడలో నీటి సరఫరా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితాఇంద్రరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ 4వ డివిజన్ విశాఖ నగర్ కాలనీ వారి సౌకర్యార్థం వాటర్ సరఫరా లైనును మాజీ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి తో కలిసి.. ప్రారంభోత్సవం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబిత ఇంద్రారెడ్డి . కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బిఎంసి రామిడి రాంరెడ్డి,మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, బొయపల్లి శేఖర్ రెడ్డి,ముత్యాల కృష్ణ,కాలనీ అధ్యక్షులు రామిడి సుభాష్ రెడ్డి,నాయకులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో డాక్టర్ పాషా నూతన ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారితో కలిసి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కాంటేకర్ మధుమోహన్, రాజామోని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, బాకీ విలాస్, మాజీ సర్పంచ్ లు శ్రీరాములు యాదవ్, సురేష్, మనోహర్, బిక్షపతి, మున్సిపాలిటీ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, శ్రీను నాయక్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్, రఘువీర్, ఢిల్లీ వెంకటేష్, బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయాంబర్స్‌మెంట్ లేనందున విద్యార్థులకు ఇబ్బందులు

కళాశాల యాజమాన్యాల ఒత్తిళ్లపై నిరసనవిద్యార్థుల పట్ల కళాశాలల నిరంకుశ వైఖరి
కళాశాల యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల ఫీజులు చెల్లించాలిప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి
టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా



పెద్ద షాపూర్, రంగారెడ్డి జిల్లా ప్రతాప్ నరేందర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫీజు రీయాంబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. కళాశాల యాజమాన్యం ఫీజు కడితేనే ఎగ్జామ్ ఫీజు చెల్లిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఫీజు రీయాంబర్స్‌మెంట్ రాలేదని, విద్యార్థులను పరీక్ష రాయనివ్వకుండా కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తోంది.పేద విద్యార్థులపై భయభ్రాంతులు కలిగించి తక్షణమే ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయాన్ని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ దృష్టికి తీసుకురాగా, ఆయన కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కొంతమంది విద్యార్థుల ఫీజులు చెల్లించేలా ఒప్పించగలిగారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్ కాలేజీలు ఇదే విధంగా విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కొన్ని కళాశాలల్లో విద్యార్థి సంఘాలు విద్యార్థుల తరఫున మాట్లాడితే, కళాశాల సిబ్బంది "మీరు వెళ్లిపోండి" అంటూ అవమానించేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి.అణగదొక్కుతున్నాయని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ కాలేజీలపై విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్న చర్యలకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ. సంపత్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు నిరసనలు చేపడతామని, అవసరమైతే పెద్ద స్థాయిలో ఉద్యమిస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబావుతున్న పాంబండ పుణ్యక్షేత్రం

దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,ఈవో బాల నరసయ్య
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెలికిచర్ల గ్రామ పరిధిలోని పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానము శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబై తున్నదని దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,ఈవో బాల నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా చూస్తామని అన్నారు. అదేవిధంగా పాంబండ దేవాలయంను మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులు,జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,ధర్మకర్తలు కాశమన్ నర్సింలు,చెంచు ఆంజనేయ,కురువ,కర్రే నర్సింలు,అర్చకులు పాండు శర్మ, దశరథం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంజీవని చిన్నపిల్లల హాస్పిటల్ ని ప్రారంభించిన పారిజాత నరసింహారెడ్డి

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ లో చిన్నపిల్లల హాస్పిటల్ ప్రారంభం
టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ శ్రీసాయి బాలాజి కాలనిలో సంజీవని పిల్లల ఆసుపత్రి ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, గిరి ముదిరాజ్, రాము గౌడ్, నిర్వాహకులు సంజీవ రెడ్డి, డాక్టర్లు ప్రదీప్ రెడ్డి, మౌనిక రెడ్డి, సిబ్బంది తదితరులు.

# అల్మాస్ గూడలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న పారిజాత నరసింహారెడ్డి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మస్ గూడ, బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన తల్లి నేర్పిన క్రమశిక్షణతో ప్రజల పట్ల మహిళల పట్ల ఉండేవారు అన్నారు. అలాగే స్వతహాగా భవాని మాత భక్తుడైన చత్రపతి శివాజీ మహారాజ్ దేవాలయాల స్థాపన కోసం, వాటి పరిరక్షణ కోసం కృషి చేశారని యుద్ధాలు చేసి తమ రాజ్యంలో ప్రజలందరికీ మంచి పరిపాలన ఇవ్వగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, వివిధ పార్టీల నాయకులు రామిడి వీరకర్ణ రెడ్డి, కోలన్ శంకర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గిరి ముదిరాజ్ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు చత్రపతి శివాజీ

ఆరె కుల సంఘం మండల అధ్యక్షుడు దోర్నాల రాజు
ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 19)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో చత్రపతి శివాజీ 395వ,జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆరే సంఘం మండల అధ్యక్షులు దోర్నాల రాజు శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కేక్ కట్ చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ భారతదేశ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడు శివాజీ అని కొనియాడారు. స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు అని అన్నారు భరతమాత ముద్దుబిడ్డ అని కీర్తించారు ఆయన సేవలను కొనసాగించాలని కోరారు. ఆయన గొప్ప ధైర్యవంతుడని అన్నారు. కార్యక్రమంలో ఆరే సంఘం గౌరవ అధ్యక్షులు ఇటుకల పాపారావు, ఆరే సంఘం ఉపాధ్యక్షులు మోకిడే మహేందర్, గ్రామాల అధ్యక్షులు రాజేశ్వరరావు, రాజు,రవీందర్, కిషన్,రాజేందర్, శ్రీనివాస్, బాబురావు, మల్లయ్య, నరసింగరావు, కిషన్ రావు తదితరు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించకుంటే పతనం తప్పదు

సుల్తాన్ యాదగిరి టియు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు
హైదరాబాద్ ఫిబ్రవరి 19 ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించకుంటే పతనం తప్పదని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి అన్నారు బుధవారం హైదరాబాదులో బాగు లింగంపల్లి.సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ అనేకమంది ఉద్యమకారులు బలిదానాలతోటి త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే గత ప్రభుత్వం ఉద్యమకారులను విసుమర్చించినందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపామని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు. ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో సెక్రటరీ అండ్ జనరల్ ప్రొపుల్ రాంరెడ్డి బత్తుల సోమయ్య చంద్రన్న ప్రసాద్ సంగిశెట్టి క్రిస్టఫర్. అంజలి లక్ష్మీకాంతమ్మ భోగే పద్మ..ధనలక్ష్మి రేణుక అరుణ చేర్యాల సుగుణమ్మ గాజుల యాదగిరి. ఎర్ర జాన్సన్ దుండిగాల అంజయ్య ఏ లుగు. కవిత.తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ లోని తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాద్నగర్ పట్టణంలోని కాలేజ్ రోడ్‌లో గల శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని వివరించిన బీసీ మహాసభ నాయకులు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ. శివాజీ భరతజాతి ముద్దుబిడ్డ అని, భారతదేశ చరిత్రలో గొప్ప యోధుడు, గెరిల్లా యుద్ధ రూపకర్త అని ప్రశంసించారు. శివాజీ బలమైన నావికాదళం నిర్మించిన ఘనత ఆయనదేనని, ఆయన వేసిన బలమైన పునాదులే విదేశీ దండయాత్రల నుంచి రక్షణ కల్పించాయని చెప్పారు.ఆ కాలంలో ఏ రాజులకు కూడా ఇలాంటి నౌకా దళ అభివృద్ధి ఆలోచన రాలేదు అని, శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు అని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు,ఈ వేడుకలో తెలంగాణ బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కక్కడే కృష్ణాజి,యువ సత్త యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్,రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కూతలి వేణుగోపాల్,డాకన్న మనీష్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ సేవలకు గౌరవం అర్పించారు.శివాజీ మహారాజ్ స్ఫూర్తితో దేశ సేవలో అందరూ అంకితభావంతో ముందుకు రావాలని బీసీ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలంలో సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన కనుకుంట్ల అరవింద్ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలో జడ్.పి.హెచ్.ఎస్ సుల్తాన్పూర్ పాఠశాలలో చదువుతున్న అరవింద్ తన ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.ఎలిగేడు మండల విద్యాధికారి నరేంద్ర చారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థి విద్యార్థులు వాళ్లు,రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడలో రాణించాలని అన్నారు. జిల్లా కబడ్డీ కార్యదర్శి గుజ్జుల కరుణాకర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.



# మైనార్టీ యువకుల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 19,కొండమల్లేపల్లి



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక కొండమల్లేపల్లిలో తీసిన ర్యాలీకి కొండమల్లేపల్లి ముస్లిం మైనారిటీ యువకులు మజ్జిగ ప్యాకెట్ లను పంచడం జరిగింది మత సామరస్యానికి ప్రతీకగా ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతమని ముస్లిం మైనారిటీ యువకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. %వాణ%.హబీబ్,%వీణ%.ఆసిఫ్,, %వీణ%.లతీఫ్,%వాణ%. నదీమ్, %వాణ%.సయ్యద్, %వాఖ%.ఇలియాస్ , %వాణ%. జానీ,అబ్బాస్.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 19)

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ ఆశయాలను కొనసాగించాలని,శివాజీ మహారాజ్ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ప్రజా నాయకుడిని కొనియాడారు ఈ కార్యక్రమంలో గుండెకారి శ్రీనివాస్, వజీర్ శంకర్రావు, లడే రాజు కుమార్, గుండెకారి రాజేందర్, గుజ్జుల రవీందర్ జీ, తుమ్మలపల్లి గోపాల్ రావు, మోతయ్య, నగేష్, మురాల కిషన్ రావు, రాయరాకుల మొగిలి, కుడుతాల రాజేందర్, నిరంజన్ రావు, భాస్కర్, మహేందర్, రాజేశ్వర్ రావు, ప్రశాంత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో ఘనంగా శివాజీ జయంతి ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 19



పటాన్‌చెరు సంగారెడ్డి వీర శివాజీ యువసేన మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలో శివాజీ జయంతి ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది ఈ వేడుకకు వేలాది మంది యువకులు హాజరై దేశభక్తిని ప్రదర్శించారు ర్యాలీ పాండవ్యాల తాళం సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి నినాదాలు మధ్య ఎంతో వైభవంగా ప్రారంభమైంది ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క సాహస ధైర్యం ధర్మ నిబద్ధత యువతకు స్ఫూర్తిగా నిలిచేలా వేడుకలు సాగాయి ఈ కార్యక్రమానికి వివిధ సామాజిక సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు ప్రముఖులు హాజరై శివాజీ జీవిత గాధను వివరించారు యువత శివాజీ మహారాజ్ సిద్ధాంతాలను అనుసరించాలని పిలుపునిచ్చారు కేసరియా జెండాలు పట్టుకుని శివాజీ నినాదాలతో యువకులు పట్టణ వీధులను కాంతిమంతం చేశారుస్థానిక ప్రముఖులు సంఘ నాయకులు శివాజీ మహారాజ్ సేవలు నాయకత్వ లక్షణాలు దేశభక్తి విలువలు గురించి ప్రసంగించారు ఈ వేడుకల్లో క్రమశిక్షణ ఐక్యత శాంతి వాతావరణాన్ని కొనసాగించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పించి ఆయన సిద్ధాంతాలను పాటించేలా ప్రతిజ్ఞ చేశారు నిర్వాహకులు ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# యావత్ భారత జాతికే స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 19 (ప్రజాగొంతుక):



చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని, వారు చూపిన మార్గంలో యువత నడవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం నుండి తారనగర్ శ్రీ తుల్జా భవాని ఆలయం వరకు రచమల్ల నాగేశ్వర్ గౌడ్,మల్లేష్ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతీయుల సంరక్షణకి అనేక యుద్ధాలు చేసిన మహావీరుడని,బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ వేరేందర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు,రామచందర్ గౌడ్,రవి కుమార్,రాంబాబు,నవీన్,లక్ష్మీ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు..

# మల్కం చెరువు తరహాలో తటాకాల సుందరీ కరణ ...జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ....

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 19 (ప్రజాగొంతుక)



: శేరిలింగంపల్లి జోన్ లో తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కం చెరువు తరహాలో గంగారం ,పటేల్ కుంట చెరువులను అభివృద్ధిపరిచి ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హెచ్ఎండిఏ ,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం పటేల్ కుంట ,గంగారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీ కరణ చర్యలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన బండ్ ఏర్పాటు ,లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆటపరికరాలను ఏర్పాటు చేస్తామన్నారు . ఇందుకు సంబంధించి సమర్థమైన ప్రణాళికలను రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు .చెరువుల సుందరీ కరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగా న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని ఆదేశించారు. మాల్స్ ,హాల్స్ లకు ప్రత్యామ్నాయాలుగా పచ్చదనంతో ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీ కరణ చేస్తామన్నారు .ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు .వీటి పర్యవేక్షణ పై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా విజిలెన్స్ పెట్టాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు వేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్ ,ఇరిగేషన్ డీ ఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.శేర్లింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును హెచ్ఎండిఏ ,ఇరిగేషన్ అధికారులతో కలిసి జాయింట్ తనిఖీని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీరు చేరకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు. ప్రత్యేక పైప్లైన్ ద్వారా మురుగునీటి డైవర్షన్ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు పరిసరాలలో నివసించే ప్రజల నివాసాల నుంచి వచ్చే మురుగునీరు చెరువులోకి చేరకుండా, స్వతహాగా పైప్ లైన్లతో డ్రైనేజీలకు అనుసంధానించుకునేలా అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సీఈ రవీందర్ డిప్యూటీ శివకుమార్ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ నళిని ,ఏఈ పావని , డీసి ముకుంద రెడ్డి ,ఎలక్ట్రికల్ ఈ ఈ మల్లికార్జున్ , వైద్యాధికారి చంద్రశేఖర్ ,ఎంటమాలజీ సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# యావత్ భారత జాతికే స్ఫూర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 19 (ప్రజాగొంతుక):



చత్రపతి శివాజీ ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని, వారు చూపిన మార్గంలో యువత నడవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం నుండి తారనగర్ శ్రీ తుల్జా భవాని ఆలయం వరకు రచమల్ల నాగేశ్వర్ గౌడ్,మల్లేష్ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతీయుల సంరక్షణకి అనేక యుద్ధాలు చేసిన మహావీరుడని,బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ వేరేందర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు,రామచందర్ గౌడ్,రవి కుమార్,రాంబాబు,నవీన్,లక్ష్మీ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు..

# విస్లావత్ శ్రీనివాసులు నాయక్ నూతనంగా కొనుగోలు చేసిన కారును

ప్రారంభించిన బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)



రాజాపూర్ మండలం, సింగమ్మగూడ గ్రామ పంచాయతీ రాజాపూర్ మండలంలోని ఎంఎల్ నాయక్ తండాకు చెందిన విస్లావత్ శ్రీనివాసులు నాయక్ నూతనంగా కొనుగోలు చేసిన కారును బీఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యు రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై లాంచ్ చేశారు.ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి విస్లావత్ శ్రీనివాసులు నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నూతన వాహనం వారి జీవితంలో విజయాలను, అభివృద్ధిని అందించాలి అంటూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతంలోని బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హాజరై కొత్త కారుకు పూజలు నిర్వహించారు.బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలి, గ్రామాల పురోగతి కోసం పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందడి, ఆనందోత్సాహం నడుమ విజయవంతంగా జరిగింది.

# పెబ్బేరు రోడ్డు బాధితుల ఇళ్ల స్థలాల కొరకు ప్రారంభమైన సర్వే

ప్రజా గొంతుక పెబ్బేరు :



పెబ్బేరు పట్టణం రోడ్డు బాధితుల ఇళ్ల స్థలాల కొరకు ఇటీవల వనపర్తి గౌరవ ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి వారు పెబ్బేరు మండల పర్యటనలో భాగంగా ఇరిగేషన్ అధికారులు మరియు మున్సిపల్ అధికారులు రోడ్డు బాధితుల ఇళ్ల స్థలాల కొరకు సమీక్ష నిర్వహించారు. పై ఆదేశాలను పరిగణలోకి తీసుకొని ఈరోజు పెబ్బేరు పి జె పి కాల్వ ప్రక్కన గల భూమిని రోడ్డు బాధితుల ప్లాట్ల కొరకు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల సర్వేయర్ వెంకటలక్ష్మి వనపర్తి గోపాల్ పేట సర్వేయర్లు సందీప్, భాస్కర్, ఇరిగేషన్ ఏఈ, రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్, దయాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. సర్వే రిపోర్ట్ వచ్చిన వెంటనే పెబ్బేరు ఎమ్మార్వో వారికి సమర్పిస్తామని వారు చెప్పారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ కు ఘనంగా నివాళులు అర్పించిన బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 19 (ప్రజాగొంతుక):



దార్శనిక నాయకుడు నిర్భయ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం హఫీజ్ పెట్ సాయి నగర్ కాలనీలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల సందర్భంగా హఫీజ్ పెట్ కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ ధైర్యం, వివేకం ప్రజల పట్ల నిబద్ధతతో తరతరాలకు స్ఫూర్తి అని అన్నారు.

# అసైన్డ్ భూముల అక్రమ బదిలీపై హైకోర్టు కఠిన ఆదేశాలు

**ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో**



హైదరాబాద్: అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారం సబ్-రిజిస్ట్రార్‌కు లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టంగా పేర్కొంది. అసైన్డ్ భూమి అక్రమంగా విక్రయించబడినట్లు తేలితే సంబంధిత సబ్-రిజిస్ట్రార్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రంగారెడ్డి కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.కోర్టు తీర్పు ముఖ్యాంశాలు సబ్-రిజిస్ట్రార్‌కు అసైన్డ్ భూములను రిజిస్టర్ చేసే హక్కు లేదు.అక్రమంగా భూమి బదిలీ చేస్తే 6 నెలల జైలు లేదా రూ,10,000 జరిమానా లేదా రెండూ విధించవచ్చు.అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ జరిగితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.మూడు నెలల్లో విచారణ పూర్తిచేయాలని రంగారెడ్డి కలెక్టర్‌కు ఆదేశం.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం, అజీజ్‌నగర్ సర్వే నం. 176/23లో అంతారం లక్ష్మయ్య అనే రైతుకి 33 గుంటల అసైన్డ్ భూమి కేటాయించబడింది. అయితే, ఈ భూమి వారసుల మధ్య వివాదానికి దారి తీసింది. కొందరు అసైన్డ్ భూమిగా పేర్కొనకుండా వ్యవసాయేతర భూమిగా మార్చి విక్రయించారు.దీనిపై మరికొందరు వారసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టి ఈ తీర్పు వెలువరించింది.ప్రభుత్వ అధికారులకు హెచ్చరికహైకోర్టు స్పష్టంగా తెలిపినట్లుగా, ఇలాంటి అక్రమ భూ బదిలీలకు పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.అసైన్డ్ భూముల వివరాలను ధ్రువీకరించకుండానే రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై విచారణ జరపాలి.భూ దొంగతనాలకు పాల్పడే ప్రైవేట్ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ఈ తీర్పు ద్వారా తెలంగాణలో అసైన్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లకు అడ్డుకట్ట వేయవచ్చు. భూకబ్జా, అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ఉన్నవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.రంగారెడ్డి కలెక్టర్ ఈ కేసుపై విచారణ పూర్తి చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. అసైన్డ్ భూముల లావాదేవీలు పర్యవేక్షించేందుకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసే అవకాశముంది.భూ వివాదాల్లో ఉన్నవారు ఏమి చేయాలి?మీ భూమి అసైన్డ్ భూమి అయితే, అధికారిక ధృవీకరణ పొందండి.అక్రమ రిజిస్ట్రేషన్ లేదా విక్రయాల విషయమై స్థానిక రెవెన్యూ అధికారులను సంప్రదించండి.అనుమానాస్పద భూ లావాదేవీలను హైకోర్టు లేదా లెగల్ సెల్ కు తెలియజేయండి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గండ్ర ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయపేట (ఫిబ్రవరి 19)



హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య ,ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి రానున్న బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి భూపాలపల్లి జిల్లా అభవృద్ధికి కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి తెలిపారు అనంతరం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా తోట మల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా చర్ల మండలానికి చెందిన తోటమల్ల రమణమూర్తిని,రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా ఇన్చార్జ్ జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ వెల్లడించారు ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మాల మహానాడు కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు భవిష్యత్తులో బలోపేతం చేసే దిశగా జిల్లాలో నూతన జిల్లా అధ్యక్షున్ని నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మేరకు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు నూతన జిల్లా అధ్యక్షునిగా తోటమల్ల రమణమూర్తిని నియమించినట్లు తెలిపారు ఈ సమావేశంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, ఇల్లెందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, పాల్వంచ పట్టణ అధ్యక్షులు దార చిరంజీవి,భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజ్,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్,నాయకులు, జీవీ రత్నం, సెనగ ప్రభాకర్,దాసరి అశోక్, జట్టి మోహన్,కెండెం రాము, గందూరి సంజీవరావు,తోటమల్ల కృష్ణారావు కొంగూరి సత్యనారాయణ, పల్లంటి హరీష్,రుంజా సుమన్, నిట్ట అబ్బులు,తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు. మిర్చి రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ డిమాండ్ చేశారు.మండల పరిధిలో వ్యవసాయంచేస్తున్న రైతులకు చేతికందే పంటను తెగులు వల్ల తామర పువ్వు నల్లి వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. పెట్టుబడికి తగిన పంట లేక రేటు లేక మానసికంగా రైతులు కృంగిపోతున్నారు. ఎకరానికి ప్రస్తుత పరిస్థితుల్లో మూడు లక్షలు ఖర్చు పెడుతూ ఉంటే మిర్చి ఎకరానికి 10 నుండి 15 కింటాలు కూడా పండటం లేదు. మార్కెట్లోమిర్చి కింటా పదివేలు దాటలేదు. దీని ద్వారా రైతు లు ఎకరానికి లక్ష పైగా నష్టపోతున్నారు. ఇదేవిధంగా వ్యవసాయం కొనసాగితే రైతులు పరిస్థితి అధ్వానంగా తయారవుతుంది. కెసిఆర్ ప్రభుత్వం ఎకరానికి 10000 రైతుబంధు ఇచ్చి 66 లక్షల రైతులకు 73 వేల కోట్ల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నాడు. ప్రస్తుత పరిస్థితిలో రైతులను ఆదుకునే నాధుడు లేక ఎవరికి చెప్పుకోలేక తన కష్టాలు తానే అనుభవిస్తున్నారు. కౌలు రైతులు మరీ నష్ట పోతున్నారు ప్రభుత్వం కౌలు రైతులకు కూడా రైతు బంధు అన్నారు రైతు బంధు లేదు రైతు బీమా లేదు పంట లేదు రేటు లేదు వడ్ల బస్తాకు 500 లు బోనస్ అన్నారు మొదట్లో ఒకరికో ఇద్దరుకో ఇచ్చారు తర్వాత మర్చిపోయారు ఇకనైనా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతు పొలాలను సర్వే చేయించి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని మిర్చి మార్కెట్లో దళారుల వ్యవస్థ మార్చి కింటాకి 20 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వమే ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



వరంగల్ తూర్పు 41వ డివిజన్ లో సామాజిక విప్లవ కారుడు శివాజీ మహారాజ్ 395 వ జయంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ... నాలుగు వందల ఏళ్ల క్రితం జన్మించిన శివాజీ మతోన్మాదం పెచ్చు మీరి పోతున్న ఆ కాలంలో దుష్ట శిక్షణ కొరకై పిన్న వయసులోనే ఖడ్గం చేత బూని రుద్ర నేత్రుడై మాతృ భూమి నుదుటిన నెత్తుటి తిలకం దిద్దిన మహా వీరుడు శివాజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ,మంద సతీష్,పోలేపాక భాస్కర్,లక్క సురేందర్,నరేష్,సిహెచ్ రవి,మహమ్మద్ ఫకీర్,మహమ్మద్ షరీఫ్,మైదం అరవింద్,మైదం వంశీ,సిహెచ్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరికి సేవ చేసే భాగ్యం లభించడమే అదృష్టం

సామల మధుసూదన్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 19)

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో బొడ్రాయి భూలక్ష్మి ప్రతిష్ట కార్యక్రమం అట్టహాసంగా పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సామల మధుసూదన్ గ్రామ ప్రజలకు ప్రజాప్రతినిధులకు అన్ని కులాల పెద్ద మనుషులకు అన్ని వర్గాల ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్ట మహాకార్యంలో మా దంపతుల చేతులు మీదుగా అపురూపమైన కార్యక్రమాన్ని జరిపించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తూ కన్నతల్లి లాంటి ఊరికి సేవే చేసే భాగ్యం లభించడమే ఒక అదృష్టం ఇలాంటి అవకాశం రావడానికి పెట్టి పుట్టాలి అని గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో మరాఠా యోధుడు, హైందవ సామ్రాజ్య , మొఘల్ అక్రమార్కులకు వ్యతిరేకంగా పోరాడిన హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ జయంతిని ఘన నివాళు లు అర్పించి, భారీ ర్యాలీతో హిందూ బంధువులు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కేంద్రానికి చెందిన హిందూ బంధువుల పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ఛత్రపతి శివాజీ సేన మండల అధ్యక్షులు ఎనగందుల సతీష్ అధ్యక్షతన శివాజీ 395వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ లోని శివాజీనగర్(పూసలరోడ్) వద్ద ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భముగా హిందూ ధర్మరక్షణ,సనాతన భారతీయత కోసం ఆవిర్భవించిన యోధుడు, భావిభారత యువతకు ఎప్పుడు ఆదర్శనాయకుడు మొగల్ దుర్మార్గ దూర్చార్యలను ఎదిరించి తన సొంత సైన్యంతో పోరాడి,హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ . భరతమాత మొఘులాల గుప్పట్లో చిక్కుకొని విలవిలాడుతున్న సమయంలో ఓహిందూ శక్తి ఈగడ్డపై పూరుడు పోసుకుంది, ఖడ్గం చేత పూని ప్రళయకాల రుద్రరూపణ ధరించి మొఘల్ సామ్రాజ్య పునాదులను బద్దలు కొట్టి దుర్గమ్మమైన మార్గంలో ఓటమి అన్నది లేకుండా ఒక్కొక్క దుర్గాన్ని జయిస్తూ.. మహాసామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ టైగర్ ఛత్రపతి శివాజీ 395వ జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని శివాజీ నగర్ వద్ద(పూసల రోడ్) ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పూసాల రోడ్డును ఛత్రపతి శివాజీనగర్ గా నామకరణం చేస్తూ ఆ స్థలములో హిందూ బంధువులు అందరూ హిందూ టైగర్ ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అన్ని పార్టీలకు అతీతంగా సహకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ ఛత్రపతి శివాజీ సేన మండల అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు. జైశ్రీరామ్.

# యువకుడు మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి చందు 27 వయసు బుధవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నావ్ ఏదైనా పని చేసుకోవచ్చని తండ్రి రవి అడగగా ఎంబీఏ చదివి రెండు సంవత్సరాలు అవుతున్న ఉద్యోగం కూడా లేదని ప్రేమ విఫలమైందని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాటు. ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి యాదగిరి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ్మాకి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి. శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ్మా పెళ్లి రోజు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి నందిగామ నర్సింహ్మా సేవలను ప్రశంసిస్తూ,ఆయన మరింత ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, కళ్యాణ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2020 ఆర్టీసీ కార్మికుల సమ్మె నాటి కేసు నేడు ఖమ్మం కోర్టులో కొట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిపిఐ,సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులపై సి.సి. 124/2020 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా 55 రోజులు కొనసాగిన సమ్మె ప్రభుత్వం స్పందించని కారణంగా మహిళా కండక్టర్ నీరజా ఖమ్మంలో తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, పార్టీలు అనుబంధ సంఘాల నాయకులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటాబాబు, తాజుద్దీన్ లతో పాటు ఆర్టీసీ ఉద్యోగ కార్మిక సిబ్బంది మృతి చెందిన నీరజా మృతదేహాన్ని తీసుకొని ఖమ్మం కలెక్టరేట్ (పాత) వద్దకు తీసుకొచ్చి నీరజా కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గంటల కొద్ది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులపై అక్రమ కేసులు పెట్టారని నాటి నుండి నేటి వరకు సుధీర్ఘంగా ఐదు సంవత్సరాల పాటు ఖమ్మం ఫస్ట్ ఎడిషన్ సివిల్ కోర్టులో వాదనలు జరిగాయన్నారు. ఈ కేసుకు సంబంధించి ఓరుగంటి శేషగిరిరావు, ఏడునూతల శ్రీనివాసరావు లు నాయకుల తరుపున తమ వాదనలు వినిపించగా వాదనలు విన్న ఖమ్మం కోర్టు ఫస్ట్ ఎడిషన్ జర్జి రజని తుది తీర్పు వెళ్లడిస్తూ కేసు కొట్టేశారు.






# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి.

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో బుధవారం హిందుసామ్రాట్ యోధుడు ఛత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా పుల్లూరి పృథ్విరాజ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వారి విగ్రహాన్నికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శనిగారపు రమేష్, సొల్లు రంజిత్, చెర్లపెల్లి రాజు, శనిగారపు రవీందర్, పుప్పాల రమేష్,రెడ్డి శంకర్, వాసం పైడి,సత్యం,వీరస్వామి శేఖర్,వెంకటేష్..పుల్లూరి కిషోర్ సాయి, భీమేష్ సాయి,శ్రీనివాస్,రాజేష్,అక్షయ్. లక్ష్మణ్,కిరణ్. రాజు,నరేష్..అంజి,రవికిరన్ శివ,భిక్షపతి,శివ,రామకృష్ణ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి

ఎనార్జీ ఎస్ లో భాగంగా ఎస్బిఎం నిధుల కింద బాత్రూంలు సాంక్షన్
దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,ఈవో బాల నరసయ్య



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఎనర్జీ ఎస్ లో భాగంగా ఎస్బిఎం నిధుల కింద బాత్రూంలు సాంక్షన్ కావడం జరిగిందని దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,ఈవో బాల నరసయ్య తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల ఎంపిడిఓ రామకృష్ణ,గ్రామ సెక్రెటరీ జాంగిర్,టెక్నికల్ అసిస్టెంట్ నరసింహస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ కోనేరు నరసింహులు గౌడ్,మరియు పాంబండ ఆలయ కమిటీ ధర్మకర్తలు,గ్రామ నాయకులు, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో హెచ్ఐవి స్క్రీనింగ్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



రంగారెడ్డి జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో హెచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహణను మరింత ప్రభావవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. హెచ్ఐవి స్క్రీనింగ్ డేటా రిజిస్టర్లను పంపిణీ చేయడం ద్వారా ఆరోగ్య కార్యకర్తలు (ఎం.ఎల్.హెచ్.పి.ఎస్) తమ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల్లో హెచ్ఐవి స్క్రీనింగ్ తప్పనిసరిగా నిర్వహించాల్సిన అవసరాన్ని హైలైట్ చేయడంతో పాటు, ప్రతినెలా హెచ్ఎమ్ఐఎస్ రిపోర్టింగ్ చేయడం ద్వారా డేటా క్రమబద్ధీకరణకు తోడ్పడేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ లు, వివిధ ఆరోగ్య శాఖల ప్రోగ్రాం ఆఫీసర్లు, దిశా ప్రోగ్రాం మేనేజర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎం.ఎల్.హెచ్.పి. లు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా దాసరి బిక్షం ఉపాధ్యక్షులుగా పంగ యాదగిరి, అలీ,
ఎన్నికల నిర్వహణ అధికారులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 19) సూర్యాపేట:



ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికను రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికల నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు మీసాల నాగేశ్వరరావు, గౌరవ సలహాదారు దాసరి సీతారాములు, ప్రధాన కార్యదర్శి పూలే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మంద శివ, ఈసీ మెంబర్స్ షఫీ, వీరి అనుమతితో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బుధవారం పాత వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డ్ వద్ద తెలంగాణ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా దాసరి బిక్షం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అలాగే ఉపాధ్యక్షులుగా పంగ యాదగిరి, అలీ జనరల్ సెక్రెటరీ లక్ష్మీ మల్ల రవి, కోశాధికారిగా చినపాక శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయి విష్ణు, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, ఈసీ మెంబర్స్ పోలే నవీన్, అంకటి రామారావు,పవన్ ఆర్ట్స్,వంశి మిర్యాలగూడ, తదితరులను నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర కమిటీ సభ్యులు తెలియపరిచారు. నూతనంగా ఎన్నుకోబడిన ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ వాల్ పెయింటింగ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను పూల దండలు సమర్పించి సన్మానించిన రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ సభ్యులకు మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అదేవిధంగా మాకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధిలో మా వంతుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మరియు ప్రతి ఒక్కరితో కలిసి సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ ప్రతి సభ్యునితో కలిసి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని వారు అన్నారు.



# ఛత్రపతి శివాజీ ని కొన్ని మతాలకే పరిమితం చేయడం సమాజానికే సిగ్గు చేటు- డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

వరంగల్ జిల్లా శంభుని పేట,రంగశాయి పేట కూడలి లో సామాజిక విప్లవ కారుడు శివాజీ మహారాజ్ 395 వ జయంతి కార్యక్రమాన్ని మూమెంట్ ట్వంటీ వన్ జిల్లా కన్వీనర్ మైద%శీ% సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహాత్మ పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ... నాలుగు వందల ఏళ్ల క్రితం జన్మించిన శివాజీ మతోన్మాదం పెచ్చు మీరి పోతున్న ఆ కాలంలో దుష్ట శిక్షణ కొరకై పిన్న వయసులోనే ఖడ్గం చేత బూని రుద్ర నేత్రుడై మాతృ భూమి నుదుటిన నెత్తుటి తిలకం దిద్దిన మహా వీరుడు శివాజీ అని అన్నారు. మతోన్మాద శక్తుల పై యుద్ధం చేసిన శివాజీని నేటి తరం ఒక కులానికో,ఒక మతానికో,ఒక పార్టీ కో సంబంధిన వ్యక్తి అని అనడం సిగ్గు చేటని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైద%శీ% అశోకుడు, బీ ఎల్ ఎఫ్ వరంగల్ ఇన్చార్జి అయితం నగేష్,ఉసిల్ల కుమార్,గద్దల దయాకర్,మదీనా డీ జే రబ్బానీ,సోమ మనోహర్,కేడల చంద్ర శేఖర్ పుట్ట రవి పటేల్,సూరత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 15వ డివిజన్ - మొగిలిచర్ల లో మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు (19.02.2025) జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమురి రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలగొండ.ప్రవీణ్ మరియు మొగిలిచర్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పత్తిపాక తిరుపతి ఆధ్వర్యంలో మొగిలిచర్ల లో క్రీ.శే.బిల్లా శ్రీనివాస్ (అరుణాచలం ) కుటుంబానికి 75 (డెబ్బై ఐదు)కేజీ ల బియ్యం ను సహాయముగా అందించి,వారి కుటుంబాన్ని పరామర్శి%శీ%చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 15 వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్,మొగిలిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెజ్జాల కుమార స్వామి,మొగిలిచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పత్తిపాక తిరుపతి,సీనియర్ నాయకులు కర్రు కుమారస్వామి,ఎర్రం సూరయ్య, అల్లం రంజిత్,బెజ్జల రాజు (జాకీ),యూత్ నాయకులు బెజ్జల రంజిత్,కొత్తపల్లి సిద్దార్థ్,కొత్తపల్లి రమణ, బెజ్జలా హరీష్,బత్తిని జేశ్వంత్,పవన్ బందేల రాజు నవీన్,ఇంద మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి శుభాకాంక్షలు








హిందూ ధర్మ రక్షణలో ప్రాణ త్యాగం చేసిన వీరయోధుడు శంభాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ భారత్ మాతాకీ జై (చావా సినిమా) హిందూ ధర్మ రక్షణ సమితి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):






ఇది కొత్తగా పుట్టించిన కథ కాదు.కొన్ని వందల సంవత్సరాలుగా చరిత్ర పుస్తకాలలో ఉన్న విషయాన్ని ఒక సినిమాగా తీసుకురావాలని అనుకోవడమే పెద్ద సాహసం.ఎందుకంటే ఎన్నో పదుల సంవత్సరాల విషయాన్ని క్లుప్తంగా రెండున్నర గంటల నిడివి ఉన్న సినిమాలో చూపించాలి అనుకోవడమే ఎవరూ చేయని ఒక సాహసం.

మహారాజా ఛత్రపతి శివాజీ కుమారుడిగా, మరాఠా సామ్రాజ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించిన శంభాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణలో తన ప్రాణాలను అర్పించిన మహానీయుడు.మత మార్పిడి ఒప్పుకోకుండా,భయంకరమైన చిత్రహింసలను ఎదుర్కొన్న ఆయన ధైర్యం,వీరత్వం చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది.ఆయనను మతం మారాలని ఒప్పించేందుకు అమానుషమైన హింసలు జరిపినా,చివరి శ్వాస వరకు హిందూ ధర్మాన్ని విడిచిపెట్టని మహా వీరుడు.రోజుకో అవయవం కోయడం,శరీరాన్ని తూట్లు పొడవడం,గాయాలపై ఉప్పు,కారం రుద్దడం,కనుగుడ్లు పీకివేయడం వంటి దారుణమైన హింసలను తట్టుకుని,తాను మతం మారబోనని ధైర్యంగా ప్రకటించిన శంభాజీ మహారాజ్,తన ధర్మాన్ని,గౌరవాన్ని పరిరక్షించేందుకు ప్రాణాలను అర్పించారు.ఈ గొప్ప వీరయోధుడి త్యాగాన్ని, మహాత్మ్యాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది.చావా వంటి సినిమాలు ఆయన జీవితం,ధైర్యసాహసాలను కొత్త తరానికి అందించేందుకు చిన్న ప్రయత్నం.నేటి హిందువులుగా మిగిలిన ప్రతిఒక్కరూ ఇటువంటి మహా పురుషుల త్యాగాన్ని గుర్తుంచుకోవాలి.నటీనటుల విషయానికి వస్తేశంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ జీవించాడు.ఆ పాత్రలో విక్కీ తప్ప ఇంకెవరు కనిపించరేమో అనేలా రెచ్చిపోయి నటించాడు.ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలలో అయితే నటన కోసం ఇంత ప్రాణం పెట్టాడా అనిపించేలా నటించాడు.ఇక ఆయన భార్యగా నటించిన రష్మిక చాలా మంచి పాత్రలో కనిపించింది.మహారాణిగా మహారాజు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన లేని సమయంలో తన పరివారంతో పాటు రాజ్యం మొత్తానికి ఒక ఎమోషనల్ సపోర్ట్ ఇచ్చే పాత్రలో ఆమె మెరిసింది.ఇక వీరు కాకుండా మనకు తెలిసిన చాలామంది నటీనటులు సినిమాలో కనిపించారు.తెలియని వారు కూడా ఉన్నారు. వారంతా తమ తమ పాత్రలకు పూర్తిస్థాయిలో న్యాయం చేశారు.టెక్నికల్ టీం విషయానికి వస్తే ముందుగా సినిమాటోగ్రాఫర్ కష్టం ప్రతి ఫ్రేమ్లో కనిపించింది.ముఖ్యంగా యుద్ధ సన్నివేశాలతో పాటు అందమైన లొకేషన్స్ ప్రేక్షకుల కళ్ళ ముందుకు తీసుకురావడంలో ఆయన వందకు వందశాతం మార్కులు వేయించుకుంటాడు.ఇక బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాత్రం ఒక రేంజ్ లో వర్కౌట్ అయింది.దాదాపుగా ఫైట్ సీక్వెన్స్ అన్నింటిలో గూజ్ బాంప్స్ వచ్చేలా ప్లాన్ చేసుకున్నారు.ఇక అప్పటి పరిస్థితులను ప్రతిబింబించేలా సిద్ధం చేసుకున్న కాస్ట్యూమ్స్ తో పాటు సెట్స్ కూడా ఆకట్టుకుంటాయి.సినిమాని చాలా రిచ్ గా తీసుకురావడంలో నిర్మాత దినేష్ విజన్ విజన్ కనపడింది.



# పాస్టర్ బొక్కల ఏలీయా రాజుకు పితృ వియోగం

దుర్గయ్య( పేతురు )పార్థివ దేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన పాస్టర్స్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :




పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచారం గ్రామం లో పాస్టర్ బొక్క ఏలీయా రాజు తండ్రి బొక్కల దుర్గయ్య (పేతురు ) గత కొంత కాలంగా అనారోగ్యం తో రెండు కిడ్నీలు పాడై, క్యాన్సర్ ఎటకై బాధపడుతూ ఈ రోజు మధ్యాహ్నం 12:30 గం ల సమయంలో ప్రభు నందు నిద్రించ్చారని వారి ప్రార్థివ దేహానికి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి ఆత్మ శాంతికోరకు నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ.జలగం జేమ్స్, రెవ. పంది మార్కు ప్రార్ధన చేయగా పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్ ఆంధ్ర తెలంగాణా రాష్ట్రాల కో - ఆర్డినేటర్ ఆశీర్వాదాం ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,, బొక్కల రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 19:



మెదక్ జిల్లా. శివంపేట మండలం గోమారం గ్రామంలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి బిజెపి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఓటర్ మహాశ్రయులను కోరిన మండల బిజెపి నాయకులు అశోక్ సాదుల్లా, కొండల్ రావు, వినోద్ కుమార్, ఎరుకలి బిక్షపతి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో శివాజీ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్ చత్రపతి శివాజీ జయంతిలో పాల్గొని నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ మాట్లాడుతూ చిన్న పదవులు వస్తే ఆపతరం కానీ ఈ రోజుల్లో తన ప్రాణాన్ని లెక్కచేయకుండా పోరాడిన యోధుడు, భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నేలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడుగా పేరుగాంచిన భారతమాత ముద్దుబిడ్డ అన్నారు.స్త్రీ జాతిని గౌరవించిన యోధుడు చత్రపతి శివాజీ అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోమాల అనంతయ్య,బోళ్ల భీమయ్య, ఉప్పరి కేశవులు,పోమాల నర్సింలు, కాకి గోపాల్,మడుగు ఆంజనేయులు,శివ,పోమాల సాయి, దత్తు,నవీన్, శివాజీ యూత్ సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయళ్లను అరెస్ట్ చేసిన.. ఎస్ఐ దీకొండ రమేష్


ప్రజా గొంతుల ఓదెల ప్రతినిధి:




పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామ శివారులో పేకాట స్థావరాలపై స్థానిక ఎస్ ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో దాడి చేసి పలువురు పేకాటరాయిలను అరెస్టు చేశారు సదరు వ్యక్తులనుండి 7100/- రూపాయలు, 03 మొబైల్ ఫోన్లు, 04 టూ వీలర్స్ మరియు పేక పత్తలు స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,, అసాంఘిక కారికల పాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ అదేవిధంగా గ్రామాలలో పేకాట కోడిపందాలు ఆన్లైన్ బెట్టింగులు క్రికెట్ బెట్టింగ్లు బహిరంగ ప్రదేశాల్లో జూదం లాంటి కారికల పాలు నిర్వహిస్తే వారిపై చట్ట చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఏ తప్పు చేయలేదుఅన్యాయంగా నిందలువేస్తున్నారు నాపై

– మహిళా సంఘం వివోఏ పుట్ట పద్మ



ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మహిళా సంఘాలలో ఎటువంటి అవకతవకలు చేయలేదని నేను ఏ తప్పు చేయలేదని అన్యాయంగా నిందలు వేస్తున్నారని సిరి గ్రామక్య మహిళ సంఘం వివోఏ పుట్ట పద్మ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సిరి గ్రామక్య సంఘం లో 2007 నుండి 12 సంఘాలతో వివో ప్రారంభించుకొని విధులు నిర్వహిస్తున్నాను. 12 సంఘాల నుండి 30 సంఘాల వరకు ఏర్పాటు చేసుకున్నాను. 2018 సంవత్సరంలో మా సంఘాలకు శ్రీనిధి నుండి లోన్స్ మంజూరు అయినవి. 2018 - 2019 వరకు సంఘాలు రెగ్యులర్ గా ఉన్నాయి. కరోనా సమయంలో 2019- 2020, 2021 సమయంలో డిఫాల్ట్ అయినాయి, ఆగస్టు నెల 2021 సంవత్సరంలో మా వివో లోని సంఘాలకు ప్రభుత్వం నుండి పావలా వడ్డీ రుణాలు 12,74,388 రూపాయలు మంజూరు అయినవి. ఇట్టి డబ్బులు అప్పుడు ఉన్న శ్రీనిధి మేనేజర్ వెంకటేష్ , సీసీ కవిత 9,20,000 రూపాయలు వివోఖాతా నుండి శ్రీనిధి ఖాతాకు ఎన్ పి ఏ సంఘాలకు అడ్జస్ట్మెంట్ చేయించడ మైనది. దాని తాలూకు ఎవిడెన్స్ పత్రికా విలేకరులైన మీ ముందు ఉంచినాను. 2021 అక్టోబర్ నెలలో సిరి గ్రామక్య సంఘాలలోని సంఘాలకు శ్రీనిధి లోన్స్ మంజూరు అయినవి. సంఘాలకు లోన్స్ చేయిస్తూ సంఘ సభ్యుల ఖాతాలో పడిన అమౌంట్ను శ్రీనిధి మేనేజర్ వెంకటేష్ సార్ ఎన్ పి ఏ లెక్క ప్రకారం లెక్కలు చేసి సంఘాలకు ఇవ్వడం జరిగింది. అట్టి డబ్బులు సంఘాలపై వసూలు చేసుకుంటూ విఎల్ఆర్ లు సంఘాలకు ఇవ్వడం 16 సంఘాలకు 9,73,167 రూపాయలు ఇవ్వడం అయినది ఐదు సంఘాలకు ఒక 1, 33,251 రూపాయి అడ్జస్ట్మెంట్ చేయించడం జరిగింది. 1,67,970 రూపాయలు మాత్రము ఐదు సంఘాలకు ఇవ్వాలి. ఇట్టి డబ్బులు 2019 నుండి బకాయిపడిన సంఘాలపై ఉన్నవి. ఇది నిజము ఇట్టి విషయమును మహిళా సంఘాలు రాద్ధాంతం చేస్తూ నన్ను సంఘంలో, సమాజంలో ఇబ్బంది పెట్టాలని, కలెక్టర్ వద్దకు వెళ్లి ,లేనిపోని అబద్ధాలు చెప్పి మానసికంగా నన్ను ఇబ్బంది పెడుతున్నారు. మహిళా సంఘాలు ఏర్పరచిన టువంటి కమిటీలు నిజ నిర్ధారణ చేసినప్పుడు దానికి కట్టుబడి ఉంటానని, నాపై ఎటువంటి నిజనిర్ధారణ జరగక ముందే నన్ను దోషిగా చూపెట్టడం సరికాదు నా వద్దనే తప్పు జరిగిందని తెలిస్తే నేను బాధ్యత వహించి మహిళా సంఘాలకు న్యాయం చేస్తానన్నారు. ఇట్టి విషయము తెలకముందు మహిళా సంఘాలు తొందరపాటుతో నన్ను బదునాం చేస్తున్నారు . నాపై అధికారులు నామీద ఎట్టి చర్యలు తీసుకున్న వారికి నేను సహకరిస్తానని, నా జీవితంతో మహిళా సంఘాలు ఆడుకోవద్దని ఆవేదన వ్యక్తంచేశారు. అందరి సమక్షంలో ఆడిటింగ్ జరిపించి నాకు న్యాయం చేయాలని కోరారు.

# విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

– సైకాలజీ మోటివేటర్, ఎమ్ ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్




రంగారెడ్డి జిల్లా ఎల్ బి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైకాలజీ మోటివేటర్ , ఎమ్ ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దని, అనారోగ్యం వస్తే హాస్పిటల్ కి వెళ్ళాలని, విద్యార్థులు విజ్ఞానం దిశగా ఆలోచించాలని,పుస్తకాలు మనల్ని జ్ఞానం వైపు నడిపిస్తాయని, మహనీయుల చరిత్ర తెలుసుకోవాలని,విద్యార్థి దశలోనే చాలా మంది అబ్బాయిలు మత్తుపానియాలకు బానిసలు అవుతున్నారు అలా కావద్దని, తల్లిదండ్రులతో ప్రేమగా ఉండి వారి ప్రేమను పొందాలని, పాఠశాలలో విద్యార్థులు టీచర్లకు రెస్పెక్ట్ ఇవ్వాలని,టీచర్ చెప్పిన జ్ఞానాన్ని విద్యార్థులు తమ మెదడు పదిల పరుచుకోవాలి అని తెలిపారు అలాగే సైకాలజీ స్టోరీస్ తో చక్కగా వివరించారు. ఎమ్ ఎన్ ఎస్ నాయకులు మదాసు నరేష్ మాట్లాడుతూ టైమ్ పాస్ చదువులు చదవద్దని భవిష్యత్తు కోసం చదవాలని, ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలని, విద్యార్థులు ఒక రోజు ఒక గంట చదివితే భవిష్యత్తు విజయం మీ చేతులో ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# రాయికల్ లో చత్రపతి

## శివాజీ మహారాజ్ శోభాయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ మహారాజు జయంతిని పురస్కరించుకొని హిందూ సంఘాల పిలుపుమేరకు బుధవారం సాయంత్రం శివాజీ బొమ్మ నుండి, పాత బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ, వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.....హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎనుగందుల రమేష్,తురుగ శ్రీధర్ రెడ్డి,లింగ శ్రీనివాస్, మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,కుర్మ మల్లారెడ్డి ,సామల్ల సతీష్,బోడుగం శ్రీకాంత్ రెడ్డి,తీగుళ్ల గోపాల్ రెడ్డి,బన్న సంజీవ్, కునారపు భూమేష్ ,మచ్చ శేఖర్, సుమన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ నీ కలిసిన

## ధర్మ రక్ష ఫౌండేషన్ చైర్మన్

(ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:19కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నీ కలిసిన ధర్మ రక్ష ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ కుమార్ ధర్మ రక్షా ఫౌండేషన్ధర్మ రక్ష ఫౌండేషన్ చైర్మన్ అనుముల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మాత్యులు మరియు కరీంనగర్ ఎంపీ మీ బండి సంజయ్ కుమార్ ని ధర్మ రక్షా ఫౌండేషన్ సభ్యులు కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గత సంవత్సరం కాలంగా ధర్మా రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి సామాజిక మరియు ధార్మిక కార్యక్రమాలను గురించి కేంద్ర మంత్రివర్యులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, ధార్మిక కార్యక్రమాలు అభినందనీయమని మరెన్నో కార్యక్రమాలు భవిష్యత్తులో చేయాలని ఆకాంక్షించారు.

# చత్రపతి శివాజీ మహారాజ్

## 395వ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ నల్లగొండ జిల్లా దేవరకొండ లో, ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు భారత జాతి ముద్దుబిడ్డ వీరత్వం పరాక్రమానికి ప్రతీకరంగా భావించే, శివాజీ మహారాజ్, ఊరేగింపు ,శివాలయం నందీశం నగర్ మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభం దేవి టాకీస్ శివాజీ విగ్రహం వరకు ఘనంగా ఊరేగింపు జరుపుకోవడం జరిగినది. భరత మాత ముద్దు బిడ్డ, దైర్యానికి,దేశ భక్తికి, ధిరత్వానికి, దైవ భక్తికి మారు పేరు "ఛత్రపతి శివాజీ" మహరాజ్. అని కొనియాడారు.ఈ కార్యక్రమములో నిరంతర వెంకటేశ్వర్లు. మునిని రమేష్ శివ కార్ భరత్, పగిడిమర్రి శంకర్,రెమోని అంజి గౌడ్ మాజీ కౌన్సిలర్, నేనావత్ కిచెన్ నాయక్ మాజీ ఎం పి టి సి, గంప పని, వరికుప్పల విజయ్, అంబటి లోకేష్, మరియు మరియు గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# పెద్దపులినాగారం గ్రామం శివారులో రోడ్డు ప్రమాదం

– పెద్దపులి నాగారం... పెద్ద గోల్కొండ మధ్యలో ఘటన

బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకి తీవ్ర గాయాలు





ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన దప్పుకిషోర్, నిడదవెల్లి.సందీప్, రోజులాగే పెద్దపులి నాగారం గ్రామం నుండి బైక్ పై ఉద్యోగానికి వెళ్లారు గ్రామ శివారులో... పెద్ద గోల్కొండ నుండి వస్తున్నటువంటి కారు వేగంగా ఢీకొనడంతో.... పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన దప్పు కిషోర్ కి, ఎడమ కాలు పెరిగినట్లుగా సమాచారం నిడదవెల్లి సందీప్, కి కుడికాలు విరిగినట్లుగా సమాచారం వెంటనే చుట్టుపక్కల ఉన్న వ్యక్తులు అందరు కలిసి శంషాబాద్ ఆసుపత్రికి



తరలించడం జరిగింది వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం తెలియజేసిన వెంటనే అక్కడికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది పోలీసుల సమాచారం మేరకు కారు పడమటి తండా కారుగా గుర్తించారు దర్యాప్తు కొనసాగుతుంది



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంచిన్న రామచర్ల గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన అండగా నిలిచి, కంటికి రెప్పల కాపాడుకుంటామనిమాజీ సర్పంచ్ యం.డి ఖలీల్ బేగం అజామ్ అన్నారు.ఇటివలే మరణించిన కీ"శే" రామగల్ల నర్సయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ సర్పంచ్ యం.డి ఖలీల్ బేగం అజామ్. ఈకార్యక్రమంలో రామగళ్ల ఎల్లయ్య , గాదపాక లక్ష్మయ్య ,నక్క రాములు, గాదపాక బాలయ్య పెద్ద మాతర్ బాలయ్య, రామగల రమేష్ , బెన్నీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి

## కార్యకర్తలే బలం...



మండల కమిటీ నాయకులకు ఘన సన్మానాలు..

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట గ్రామానికి చెందిన పలువురు నాయకులకు మండల నూతన కమిటీకి, సిద్దులగుట్ట డైరెక్టర్గా నియమితమైన సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశఅనుసారం బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొని సిద్దులగుట్ట డైరెక్టర్లు పెనువెల్లి వెంకన్న, సూత్రపు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ముఖ్య సలహాదారుడు ఎండి గౌస్, కార్యదర్శులుగా బొమ్మెన రాజయ్య, దాచేపల్లి రాజయ్య, లక్కర్స్ వెంకటేష్, పందిపెల్లి నర్సిరెడ్డి, ఎండి యాకూబ్ లకు శాలువలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, బలోపేతం కోసం కృషిచేసిన కార్యకర్త, నాయకుడిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందని, నాయకులను కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్,గుర్రపు బాలరాజు, దిడ్డిగ రమేష్,వడ్డేపల్లి వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి, టౌన్ ఉపాధ్యక్షుడు గంధ మల్ల కృష్ణయ్య, కోశాధికారి మినలాపురం సిద్దులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపయ్య ,దేవరకొండ రమేష్, బుర్ర బాలమణి, ఎస్సీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ కూరాకుల సుభాష్, ఎండి ఆశం, అంజయ్య, బుచ్చిరాజు, కర్రె రవి, రాగిరి సత్తయ్య, విజయ భాస్కర్ , అబ్బ సాయిలు, తమ్ముడి మహేందర్, కిషన్, బేతి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ సమర్ధవంతంగా పనిచేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం మరియు నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

